# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in








సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 214 | పేజీలు : 08 | శుక్రవారం | 14-08-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.




# లౌకిక వర్గాలకు మనుగడ

- కాంగ్రెస్ ఉన్నంత కాలం దేశంలో లౌకికవర్గాలకు మనుగడ : సీఎం రేవంత్ రెడ్డి
- బంజారాహిల్స్‌లోని మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి
- బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 నియామకాల ఊసే లేదని విమర్శ
- హిందూ, ముస్లింలను వేర్వేరుగా చూడనని, రెండు కళ్లలా చూస్తానని స్పష్టం

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

కాంగ్రెస్ అంటే సెక్యులర్ పార్టీ అని హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ఇచ్చిందని తెలిపారు. బంజారాహిల్స్‌లో మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమ్మిట్‌లో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అజారుద్దీన్‌లు పాల్గొన్నారు.

**లౌకిక వర్గాలకు మనుగడ ఉంటుంది**

ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం సర్టిఫికెట్లు చూసి కాదని, నైపుణ్యాలు చూసి ఉద్యోగం ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మైనార్టీలకు రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకించారని, మైనార్టీ రిజర్వేషన్ల రద్దుకు హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించారని రేవంత్ రెడ్డి తెలిపారు. మైనార్టీ రిజర్వేషన్లను రద్దు చేయడంలో మోదీ, అమిత్‌షా విఫలమయ్యారని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ వస్తే మైనార్టీ రిజర్వేషన్లు రద్దు

మిగతా 2 లో


మీరు చేయకపోతే

# మేమే చేస్తాం

## ప్యాకేజ్డ్ ఫుడ్ అంశంలో కేంద్రంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- ప్యాకేజ్డ్ ఫుడ్‌పై హెచ్చరిక లేబుళ్లపై కేంద్రానికి సుప్రీంకోర్టు అల్టిమేటం
- కార్పొరేట్ సంస్థల ఒత్తిడికి తలొగ్గుతున్నారా అని కేంద్రాన్ని నిలదీత
- తుది నిర్ణయం చెప్పేందుకు ప్రభుత్వానికి రెండు వారాల గడువు

మిగతా 2 లో



ఉచిత పథకాలతో రాష్ట్రంపై

# తీవ్ర ఆర్థిక భారం

- ఉచిత పథకాలపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు..
- రాష్ట్రం ప్రమాదంలో పడుతుందని వ్యాఖ్య
- ఉచిత పథకాలతో రాష్ట్రంపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందన్న హైకోర్టు
- ప్రజలు వర్క్ కల్చర్ మర్చిపోతున్నారని ఆందోళన
- ఐఫోన్ పట్టుకున్న వాళ్లు కూడా ఉచితాల కోసం ఎదురు చూస్తున్నారని మండిపాటు

మిగతా 2 లో



# కుట్టుమిషన్ల పంపిణీ

## పథకాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం



మిగతా 2 లో

- బీసీ మహిళలకు ఫ్రీగా ఆటోమేటెడ్ కుట్టుమిషన్ల పంపిణీ
- బీసీ మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల పథకం ప్రారంభం
- బీసీ మహిళలకు నియోజకవర్గానికి వెయ్యి ఆటోమేటిక్ కుట్టుమిషన్లు
- సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని స్పష్టం


హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద, నిరుద్యోగ బీసీ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక అభివృద్ధి కోసం ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి

# గతంలో కోర్టుకెళ్లిన మీరే..

## సీఎంను ప్రశ్నించిన హరీశ్ రావు

- రాయదుర్గం భూముల వేలం తక్షణమే ఆపాలని సీఎంకు హరీశ్ రావు లేఖ
- అవి వారసత్వ, వివాదాస్పద భూములని లేఖలో స్పష్టీకరణ
- గతంలో ఇదే భూముల కోసం కోర్టుకెక్కిన రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్
- యాజమాన్య హక్కులు తేలకుండా వేలం వేయడంపై తీవ్ర అభ్యంతరం
- ఎస్బీఐ, వక్ఫ్ బోర్డు కేసుల నేపథ్యంలో వేలం నిర్ణయంపై విమర్శలు



## ఇప్పుడు అవే భూములను ఎలా వేలం వేస్తారు?

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని అత్యంత విలువైన రాయదుర్గంలో 10.63 ఎకరాల వారసత్వ భూమి వేలాన్ని తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి టి. హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నేడు ఓ లేఖ రాశారు. ఆగస్టు 17, 21 తేదీల్లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) నిర్వహించ తలపెట్టిన వేలాన్ని తీవ్రంగా ఖండించారు.గతంలో ప్రభుత్వ భూములను పూర్వీకులు అందించిన జాతీయ సంపదగా అభివర్ణిస్తూ ఉద్వేగభరిత ప్రసంగాలు చేసిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాక అవే భూములను అమ్మకానికి పెట్టారంటూ

మిగతా 2 లో

# వందేమాతరం

- మోదీ, రాహుల్ గాంధీ సభలో ఉండగా.. పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!
- ఆరు చరణాల జాతీయ గేయం ఆలాపన
- ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సహా సభ్యుల హాజరు
- 'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ వచ్చిన కొద్ది రోజులకే ఘటన
- రాజ్యసభ కూడా 'వందేమాతరం'తోనే ముగింపు
- చివరి రోజు సైతం విపక్షాల నిరసనలు

మిగతా 2 లో



హైదరాబాద్ పల్స్,డెస్క్

పార్లమెంట్ చరిత్రలో గురువారం అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. వర్షాకాల సమావేశాల చివరి రోజు లోక్‌సభ కార్యకలాపాలు తొలిసారి 'వందేమాతరం'తో ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సహా సభ్యులంతా సభలో ఉండగా ఆరు చరణాల

# 'సర్' పేరుతో కాల్స్,ఎస్సెమ్మెస్‌లు..

## ఓటర్లకు తెలంగాణ సీఈవో హెచ్చరిక




హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

మిగతా 2 లో

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి గురువారం హెచ్చరించారు. నగదుతో పాటు సున్నితమైన బ్యాంకింగ్

# ఇది ఆరంభం మాత్రమే..

## గ్రాఫిక్స్ అన్నవాళ్ల కళ్లు తెరిపించేలా అమరావతి: సీఎం చంద్రబాబు

- అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్ ప్రారంభోత్సవం హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రపంచ టాప్ 5 నగరాల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతామని వెల్లడి
- రాజధాని నిర్మాణానికి ఐదు కీలక సూత్రాలను ప్రకటించిన ముఖ్యమంత్రి
- భూములిచ్చిన రైతుల త్యాగాన్ని కొనియాడిన చంద్రబాబు
- మూడు రాజధానుల విధానంతో గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని విమర్శ
- 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపు

మిగతా 2 లో



హైదరాబాద్ పల్స్,డెస్క్

మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం ఆడిన 'మూడు ముక్కల ఆట'తో అమరావతి, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు పూర్తిగా విధ్వంసానికి గురయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీలో అమరావతికి సంపూర్ణ

# వందేమాతరం

మొదటి పేజీ తరువాయి

జాతీయ గీతాన్ని ఆలపించారు.'వందేమాతరం' ఆలాపన పూర్తయ్యాక లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది. రాజ్యసభ కూడా జాతీయ గేయంతోనే సమావేశాలను ముగించింది. దీంతో పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం నమోదైంది.'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ కల్పించిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ గేయాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం, పాడకుండా నిరోధించడం నేరంగా పరిగణించేలా కొత్త చట్టం తీసుకొచ్చారు.కేంద్ర హోంశాఖ జనవరి 28న 'వందేమాతరం' ఆలాపనపై మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రపతి రాక, త్రివర్ణ పతాక ఆవిష్కరణ, గవర్నర్ల ప్రసంగాలు వంటి సందర్భాల్లో ఆరు చరణాలు ఆలపించాలని అందులో సూచించింది.అయితే వర్షాకాల సమావేశాలు మాత్రం తీవ్ర రాజకీయ వేడితో సాగాయి. జులై 20న సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి పలు అంశాలపై అధికార, విపక్షాల మధ్య వాగ్వాదాలు జరిగాయి. సభా కార్యక్రమాలు పలుసార్లు స్తంభించాయి.చివరి రోజు కూడా విపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలోని మకర ద్వారం వద్ద బీజేపీ, విపక్షాలు వేర్వేరుగా నిరసనలు చేపట్టాయి. ఈ గందరగోళం మధ్యే 'వందేమాతరం'తో సభ ప్రారంభం కావడం ఈ సమావేశాల చివరి రోజుకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.

# కుట్టుమిషన్ల పంపిణీ

మొదటి పేజీ తరువాయి

పొన్నం ప్రభాకర్ తెలిపారు. నియోజకవర్గానికి 1000 మంది చొప్పున, వంద శాతం సబ్సిడీతో ఆటోమేటెడ్ కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నట్లు సచివాలయం వేదికగా పేర్కొన్నారు.

**పారిశ్రామికవేత్తలుగా రాణించేందుకు**

మహిళా ఆర్థిక స్వావలంభనే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బలహీనవర్గాల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామన్న పొన్నం ప్రభాకర్,? సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్ అని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని స్పష్టం చేశారు. స్వయం ఉపాధి, టైలరింగ్, వ్యాపార అవకాశాలతో మహిళలు పారిశ్రామిక వేత్తలుగా రాణించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందన్నారు.

**నియోజకవర్గానికి 1000 మిషన్లు**

రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గానికి 1,000 చొప్పున మిషన్లు కేటాయించామని మంత్రి తెలిపారు. తెలంగాణలో మొత్తం 1,19,000 కుట్టు మిషన్లను బీసీ మహిళలకు ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు.

**ఆధునిక ఆటోమేటిక్ మిషన్లు**

పాతకాలపు చేతి మిషన్ల కంటే వేగంగా, తక్కువ శ్రమతో ఎక్కువ దుస్తులు కుట్టడానికి వీలుగా ఉండే ఆటోమేటిక్ కుట్టు మిషన్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తోంది. లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా పూర్తిగా ప్రభుత్వ సబ్సిడీతో కుట్టు మిషన్లు అందించడం ఈ పథకం ప్రత్యేకత. ఆధునిక కుట్టు మిషన్ల ద్వారా మహిళలు ఇంటి వద్దనే స్వయం ఉపాధి పొందుతూ తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి తెలిపారు. మహిళలను కేవలం లబ్ధిదారులుగా కాకుండా ఆదాయం ఆర్జించే స్వయం ఉపాధి మహిళలుగా, భవిష్యత్ మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని వివరించారు.

# లౌకిక వర్గాలకు మనుగడ

మొదటి పేజీ తరువాయి

చేస్తామని అమిత్‌షా చెప్పారని, గుజరాత్‌లో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి చూపాలని సవాల్ విసిరామని అన్నారు. కాంగ్రెస్ ఉన్నంతకాలం దేశంలో లౌకిక వర్గాలకు మనుగడ ఉంటుందని, లౌకిక వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు.

**వాళ్లు ప్రశ్నపత్రాలు కొనుగోలు చేస్తారు**

బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 నియామకాల ఊసే లేదని, ఒకసారి నియామకాలు చేపట్టినా పల్లీ, బఠానీల్లా ప్రశ్నపత్రాలు అమ్మారని సీఎం విమర్శించారు. డబ్బులున్న వాళ్లు ప్రశ్నపత్రాలు కొనుగోలు చేస్తారని, ప్రశ్నపత్రాలు కొనుగోలు చేసిన వారి నియామకానికి గతంలో కృషి చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వం ఆర్ఎంపీ వైద్యుడిని పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడిని చేసిందని, తమ అనుయాయులను పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులను చేశారని ఆరోపించారు.

**హిందూ, ముస్లింలను వేర్వేరుగా చూడను**

కాంగ్రెస్ వచ్చాక పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశామన్న రేవంత్ రెడ్డి, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో విద్యావంతులను నియమించామని తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్-1 పోస్టుల భర్తీ చేపట్టామని, గ్రూప్-1 రద్దు చేయాలని సుప్రీంకోర్టు వరకు బీఆర్ఎస్ నేతలు వెళ్లారని ఆరోపించారు. సుప్రీంకోర్టులోనూ మంచి లాయర్‌ను పెట్టి గ్రూప్-1 నియామకాలు పూర్తి చేశామని, గ్రూప్ 2, 3, 4 పోస్టుల విషయంలోనూ కోర్టుల్లో పోరాడి ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడించారు. హిందూ, ముస్లింలను వేర్వేరుగా చూడనని, రెండు కళ్లలా చూస్తానని స్పష్టం చేశారు. నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం, రూ.3 కోట్ల ప్రోత్సాహకం ఇచ్చామని, క్రికెటర్ సిరాజ్‌కు ఉద్యోగం ఇవ్వడం అంత తేలిక కాదని, నిబంధనలు పక్కనపెట్టి సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చామని గుర్తు చేశారు.

# మీరు చేయకపోతే మేమే చేస్తాం

మొదటి పేజీ తరువాయి

అధిక మొత్తంలో ఉప్పు, చక్కెర, కొవ్వు ఉండే ప్యాకేజ్డ్ ఆహార పదార్థాల ప్యాకెట్లపై ముందు భాగంలో హెచ్చరిక లేబుళ్లను తప్పనిసరి చేయడంలో జరుగుతున్న జాప్యంపై సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ)పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "మీరు చేయలేకపోతే, మేమే అమలు చేసేలా చూస్తాం" అంటూ గట్టి హెచ్చరిక జారీ చేసింది. ఈ విషయంలో తుది నిర్ణయం తెలియజేయడానికి కేంద్రానికి రెండు వారాల గడువును మంజూరు చేసింది.జస్టిస్ జె.బి. పార్డీవాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఈ అంశంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించింది. ఇది ప్రజల, ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యానికి సంబంధించిన కీలకమైన అంశమని, కార్పొరేట్ సంస్థల ఒత్తిడికి తలొగ్గి నిర్ణయాలు తీసుకోవద్దని ధర్మాసనం స్పష్టం చేసింది. "తయారీదారులు తమ వ్యాపారం దెబ్బతింటుందన్న ఉద్దేశంతో ఈ లేబుళ్లను వ్యతిరేకించవచ్చు, కానీ తాము కొనుగోలు చేసే వస్తువులో ఏయే పదార్థాలు ఉన్నాయో తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉంటుంది" అని కోర్టు వ్యాఖ్యానించింది.అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తే నమ్‌కీన్ వంటి భారతీయ సంప్రదాయ ఆహార పదార్థాలపై కూడా 'రెడ్ మార్క్' పడుతుందని కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ బ్రిజేందర్ చాహర్ వాదించారు. అయితే, ఈ వాదనను కోర్టు తోసిపుచ్చింది. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వం బాధ్యత కాదా అని ప్రశ్నించింది. రెండు వారాల్లోగా ప్రభుత్వం తన తుది నిర్ణయాన్ని తెలియజేయాలని, లేనిపక్షంలో తదుపరి విచారణలో తామే తగిన ఉత్తర్వులు వెలువరిస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

### ఉచిత పథకాలతో రాష్ట్రంపై

# తీవ్ర ఆర్థిక భారం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో ఉచిత పథకాల అమలు, వాటి ఆర్థిక భారంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేసింది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ ధర్మాసనం... చట్టబద్ధమైన ప్రక్రియ, అసెంబ్లీ తీర్మానం లేకుండా కేవలం జీవోల ఆధారంగానే ప్రజాధనాన్ని వెచ్చించే పథకాలను ఎలా కొనసాగిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నాలుగు వారాలు గడిచినా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఈ పథకాల అమలుపై తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు మధ్యంతర 'స్టే' విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.రాష్ట్ర బడ్జెట్ అంచనాలు, రాబడిని విశ్లేషిస్తూ ఆదాయంలో మెజారిటీ భాగం జీతాలు, అప్పులు, సంక్షేమ పథకాలకే సరిపోతే అభివృద్ధికి కేవలం కొన్ని వేల కోట్లు మాత్రమే మిగులుతున్నాయని న్యాయస్థానం గుర్తుచేసింది. అర్హులైన పేదలకు సహాయం చేయడం సమంజసమే అయినా, శ్రీమంతులకు కూడా ఉచితాలు అందజేస్తుండటం ఆర్థిక వ్యవస్థను డేంజర్ జోన్‌లోకి నెడుతోందని వ్యాఖ్యానించింది.పల్సర్ బైక్, ఐఫోన్ పట్టుకుని ఉచిత బియ్యం తీసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయని.. ఫలితంగా ఇక్కడి ప్రజలు పని కల్చర్ మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేసింది. వ్యవసాయ పనులకు కూలీలు దొరక్క ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తెచ్చుకోవాల్సి వస్తోందని, ఇలాగే ఉంటే భవిష్యత్తులో 'ఒకప్పుడు మనుషులు పని చేసేవారట' అని మ్యూజియంలో ప్రదర్శనగా పెట్టాల్సి వస్తుందని తీవ్ర వ్యాఖ్యలు చేసింది.రాజకీయాల కోసం ఒక్క తెల్ల రేషన్ కార్డును కూడా తొలగించే ధైర్యం చేయడం లేదని, ఐఫోన్లు, ఐప్యాడ్లు పట్టుకున్న వారూ ఉచితాల కోసం చూస్తున్నారని తెలిపింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఎంతటి కుబేరుడైనా డబ్బులన్నీ అయిపోయి చివరికి పనికి ఆహార పథకం కూలీగా మారక తప్పదని, రేపటి తరం భవిష్యత్తు అత్యంత ప్రమాదంలో పడుతుందని హెచ్చరిస్తూ విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# 'సర్' పేరుతో

## కాల్స్,ఎస్సెమ్మెస్‌లు..

మొదటి పేజీ తరువాయి

వివరాలను దొంగిలించేందుకు కొందరు మోసపూరిత ఫోన్ కాల్స్, సందేశాలు పంపుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ నేరగాళ్లు అనుసరిస్తున్న మోసపూరిత విధానాల గురించి సీఈఓ కార్యాలయం సవివరంగా వెల్లడించింది."ఓటరు గుర్తింపు కార్డులోని వివరాలు, 'సర్' ఫారంలోని వివరాలతో సరిపోలడం లేదని, అందుకే మీ దరఖాస్తు తిరస్కరణకు గురైందంటూ ఓటర్లకు సందేశాలు పంపుతున్నారు. సవరణ కోసం ఒక నంబర్‌కు కాల్ చేయాలని లేదా వాట్సాప్ లింక్‌పై క్లిక్ చేయాలని వారు సూచిస్తున్నారు. ఆ తర్వాత, నామమాత్రంగా రూ.5 చెల్లించాలని కోరుతూ, నెట్ బ్యాంకింగ్, క్రెడిట్/డెబిట్ కార్డుల లాగిన్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, సీవీవీ నంబర్లు, ఏటీఎం పిన్‌ల వంటి అత్యంత రహస్య సమాచారాన్ని కాజేసే ప్రయత్నం చేస్తున్నారు" అని సీఈవో వివరించారు.భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కానీ, తెలంగాణ సీఈఓ కార్యాలయం కానీ ఓటర్లకు ఇటువంటి సందేశాలు పంపదని, ఫోన్ కాల్స్ చేయదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటువంటి మోసపూరిత సమాచారాన్ని నమ్మవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత, ఆర్థిక వివరాలను పంచుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరగాళ్ల బారిన పడితే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పూర్తిగా ఉచితమని, దీనికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ఇటువంటి మోసాలు జరుగుతున్నట్లు నివేదికలు అందుతున్నాయని, ముఖ్యంగా వృద్ధులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే అధికారిక ఈసీఐ ప్లాట్‌ఫారమ్‌లను సంప్రదించాలని లేదా నేరుగా తమ బూత్ స్థాయి అధికారులను కలవాలని అధికారులు సూచించారు.

# ఇది ఆరంభం మాత్రమే..

మొదటి పేజీ తరువాయి

మద్దతు తెలిపి, 30 వేల ఎకరాలు అవసరమని చెప్పిన ఆనాటి ప్రతిపక్ష నేత, అధికారంలోకి వచ్చాక మాట మార్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో కీలకమైన సీడ్ యాక్సెస్ రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, గత ఐదేళ్లలో అమరావతిపై జరిగిన కుట్రలను, విధ్వంసాన్ని పూసగుచ్చినట్టు వివరించారు.

అసెంబ్లీలో ఒక మాట.. బయట మరో నాటకం గత ప్రభుత్వ తీరును ఎండగడుతూ చంద్రబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. "ఆనాడు అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు, రాజధానికి 30 వేల ఎకరాలు చాలదు, 40-50 వేల ఎకరాలు ఉండాలని ఆనాటి ప్రతిపక్ష నాయకుడు గొంతెత్తారు. తాను కూడా ఇక్కడే ఇల్లు కట్టుకుంటానని నాటకాలు ఆడారు. కానీ, ఎన్నికల్లో గెలిచిన తర్వాత మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేశారు. ఈ చర్య నన్ను తీవ్రంగా బాధించింది" అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ కక్షతోనే అమరావతిని చంపేయాలని చూశారని, ఈ క్రమంలో రైతుల త్యాగాలను అవమానించారని మండిపడ్డారు.

**గ్రాఫిక్స్ అన్నవాళ్లే తలదించుకుంటారు**

అమరావతి నిర్మాణ ప్రణాళికలను 'గ్రాఫిక్స్' అని ఎగతాళి చేసిన వారిపై చంద్రబాబు తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. "మేము ప్రపంచ స్థాయి నమూనాలతో ఐకానిక్ భవనాలు ప్లాన్ చేస్తే, వాటన్నిటినీ గ్రాఫిక్స్ అన్నారు. ఆ గ్రాఫిక్స్ నిజమైతే వారి పరిస్థితి ఏమవుతుందో ఒక్కసారి ఆలోచించుకోవాలి. ఈరోజు ప్రారంభమైన ఈ రాజమార్గమే వారికి సమాధానం చెబుతుంది" అని ఆయన అన్నారు. అమరావతి నిర్మాణానికి సహకరించిన సింగపూర్ ప్రభుత్వంపై కూడా గత పాలకులు వేధింపులకు పాల్పడ్డారని, వారిని కూడా ఇబ్బంది పెట్టే దుస్థితికి దిగజారారని చంద్రబాబు ఆరోపించారు. అంతర్జాతీయంగా రాష్ట్ర పరువును మంటగలిపారని విమర్శించారు.

**రైతుల ఉద్యమం చారిత్రాత్మకం**

అమరావతి కోసం రైతులు చేసిన పోరాటాన్ని చంద్రబాబు కొనియాడారు. "చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఉద్యమం ఏదైనా ఉందంటే అది అమరావతి రైతుల ఉద్యమమే. మీరు పడిన కష్టాలు నేను కళ్లారా చూశాను. మీకు అండగా నిలవడానికి పార్టీ ఖాతాలో డబ్బులు లేని సమయంలో నేను జోలె పట్టి డబ్బులు వసూలు చేసి న్యాయపోరాటానికి సహకరించాను. నా భార్య సైతం తన చేతి గాజులు తీసి ఉద్యమానికి విరాళంగా ఇచ్చింది. అలాంటి మీ త్యాగాల పునాదులపైనే ఈ రాజధాని మళ్లీ నిలబడుతోంది. మీ పాదాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా" అని భావోద్వేగంగా ప్రసంగించారు. చిన్న చిన్న న్యాయపరమైన అడ్డంకులు సృష్టించి ప్రాజెక్టును ఆపాలని చూసినా, ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని హైకోర్టు సైతం స్పష్టం చేసిందని గుర్తుచేశారు.

**ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి**

అమరావతి కేవలం ఒక నగరం కాదని, అదొక అద్భుతమైన భవిష్యత్ దర్శనమని చంద్రబాబు అన్నారు. ఐదు ప్రధాన సూత్రాలతో దీనిని నిర్మించనున్నట్లు తెలిపారు.

1. నో పోల్స్ సిటీ: రోడ్లపై కరెంట్ స్తంభాలు, వైర్లు కనిపించకుండా అండర్‌గ్రౌండ్ డక్ట్ వ్యవస్థ.
2. బ్లూ సిటీ: కృష్ణా, గోదావరి జలాలతో నగరం మొత్తం నీటి వనరులతో కళకళలాడటం.
3. గ్రీన్ సిటీ: 50 శాతానికి పైగా పచ్చదనంతో, అత్యుత్తమ జీవవైవిధ్యంతో ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలపడం.
4. గ్రీన్ ఎనర్జీ: సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనాలతో 'నెట్ జీరో కార్బన్' నగరంగా తీర్చిదిద్దడం.
5. నాలెడ్జ్ ఎకానమీ: డీప్ టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, ఉన్నత విద్యాసంస్థలతో విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మార్చడం.

ఈ ఐదు సూత్రాలతో అమరావతిని భారతదేశంలోనే కాకుండా, ప్రపంచంలోని టాప్-5 రాజధానుల్లో ఒకటిగా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, పవన్ కల్యాణ్ సహకారంతో ఈ లక్ష్యాన్ని సాధిస్తామని స్పష్టం చేశారు. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్‌నిర్మించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిస్వార్థంగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఈరోజు వేసింది మొదటి అడుగేనని, ఇకపై అమరావతి అభివృద్ధి పరుగులు పెడుతుందని, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలను నెరవేర్చే సంకల్ప సిద్ధికి కేంద్రంగా అమరావతి నిలుస్తుందని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

**"అనే నేను" - ప్రతి పౌరుడూ సైనికుడే**

2047 నాటికి భారతదేశం వికసిత భారత్‌గా, ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలని ఆకాంక్షించిన చంద్రబాబు, ఈ లక్ష్య సాధనలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. "ప్రతి ఒక్కరూ '... అనే నేను' (మీ పేరు చెప్పుకుని) అని ఒక సంకల్పం తీసుకోవాలి. మీ అభివృద్ధి, మీ కుటుంబం, మీ రాష్ట్రం, మీ దేశం కోసం ఏం చేస్తారో ప్రతిజ్ఞ చేయాలి. ఆ సంకల్పాన్ని ప్రతిరోజూ గుర్తుచేసుకుంటూ పనిచేయాలి. దేశ నిర్మాణంలో భాగస్వాములు కావడం అంటే యుద్ధాలు చేయడం కాదు. రైతు బాగా పంట పండిస్తే, విద్యార్థి బాగా చదువుకుంటే, ప్రతి ఒక్కరూ తమ వృత్తిలో రాణిస్తే అదే నిజమైన దేశభక్తి" అని స్పష్టం చేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని, తిరంగా ర్యాలీలతో స్ఫూర్తిని నింపాలని కోరారు.ముఖ్యమంత్రి తన ప్రసంగం చివర్లో, ఈ రహదారి ప్రారంభోత్సవం అభివృద్ధి ప్రస్థానంలో తొలి అడుగు మాత్రమేనని, ఇక్కడి నుంచి ప్రతి రోజూ అమరావతి నిర్మాణం కోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాలుపంచుకున్న రైతులు, ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, "భారత్ మాతాకీ జై, తెలుగు తల్లికి జై, జై అమరావతి" నినాదాలతో తన ప్రసంగాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# గతంలో కోర్టుకెళ్లిన మీరే..

మొదటి పేజీ తరువాయి


హరీశ్ రావు వ్యాఖ్యానించారు. గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ పరిసరాలు, రాయదుర్గం వంటి ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను అమ్మేయడానికి కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ భూముల నుంచి రాయదుర్గంలోని వారసత్వ రాతి ప్రదేశాల వరకు తెలంగాణ విలువైన ప్రజా ఆస్తులకు ప్రమాదం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు."వేలం వేయాలని ప్రతిపాదించిన రాయదుర్గం పాన్‌మక్తా గ్రామంలోని సర్వే నంబర్ 83ని ఇప్పటికే హెరిటేజ్ సైట్‌గా ప్రకటించారు. దీని యాజమాన్య హక్కులపై ఎస్బీఐ, వక్ఫ్ బోర్డు మధ్య న్యాయవివాదాలు కొనసాగుతున్నాయి. ఇలాంటి కేసులు పరిష్కారం కానప్పుడు థర్డ్ పార్టీ ప్రయోజనాలు కల్పించవద్దని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసింది" అని హరీశ్ రావు తన లేఖలో గుర్తుచేశారు. ఇదే భూముల పరిరక్షణ కోసం 2020లో రేవంత్ రెడ్డి కోర్టులను ఆశ్రయించారని చెప్పారు. "అప్పుడు కోర్టుకెక్కిన మీరే, ఇప్పుడు సీఎం అయ్యాక వివాదాస్పద ఆస్తిపై థర్డ్ పార్టీ హక్కులు ఎలా కల్పిస్తారు?" అని ప్రశ్నించారు.ఇదే సర్వే నంబర్‌లో గతంలో 6.2 ఎకరాలను ఎకరాకు రూ. 237 కోట్ల చొప్పున వేలం వేయగా, ఆ భూమిపై ఎస్బీఐ యాజమాన్య హక్కులను ప్రకటించిందని, ఈ అంశం ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో విచారణలో ఉందని హరీశ్ రావు తెలిపారు. ఈ కేసు తేలకుండానే, అదే సర్వే నంబర్‌లోని మరో 10.63 ఎకరాలను వేలం వేయడం పరిపాలనా విచక్షణను, ప్రభుత్వ నిబద్ధతను ప్రశ్నిస్తోందని విమర్శించారు.భూమి యాజమాన్య హక్కులు చట్టబద్ధంగా తేలే వరకు ఎలాంటి వేలం, బదిలీ, రిజిస్ట్రేషన్ లేదా అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టవద్దని ఆయన డిమాండ్ చేశారు. వారసత్వ ఆస్తికి సంబంధించిన రికార్డుల గల్లంతుపై విచారణ జరిపించాలని, వక్ఫ్ రికార్డుల మాయంపై స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. భవిష్యత్ తరాల కోసం ఈ విలువైన భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# ఆగస్టు 15న మనకు స్వాతంత్ర్యం రావడానికి ముందు రోజు 1947 ఆగస్టు 14న ఏం జరిగింది?

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 13, సెంట్రల్ డెస్క్:** ఆగస్టు 15న మనకు స్వాతంత్ర్య సంబరాలు ప్రారంభం కావడానికి ముందు రోజు, అంటే 1947 ఆగస్టు 14న దేశ విభజన తెచ్చిన విషాదం కోట్లాది మంది జీవితాలను తలకిందులు చేసింది. ఆగస్టు 14న జరిగిన అత్యంత కీలక పరిణామం అఖండ భారత్ విభజన. బ్రిటీష్ ప్రభుత్వం రూపొందించిన 'భారత స్వాతంత్ర్య చట్టం 1947' ప్రకారం దేశాన్ని భారత్, పాకిస్తాన్ అనే రెండు స్వతంత్ర ప్రతిపత్తి గల దేశాలుగా విభజించారు. నాటి చివరి వైస్రాయ్ లార్డ్ మౌంట్ బాటన్ కరాచీ వెళ్ళి పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్‌కు అధికార మార్పిడి పత్రాలను అందజేశారు. అక్కడ మహమ్మద్ అలీ జిన్నా మొదటి గవర్నర్ జనరల్‌గా ప్రమాణ స్వీకారం చేయడంతో, పాకిస్తాన్ ఆగస్టు 14నే తన స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రారంభించింది.

**మానవ విపత్తు చోటుచేసుకుంది:**

అయితే పంజాబ్, బెంగాల్ చరిత్రలోనే అత్యంత దారుణమైన మానవ విపత్తు చోటుచేసుకుంది. రెండు దేశాల మధ్య సరిహద్దులను నిర్ణయించే కీలకమైన 'రాడ్‌క్లిఫ్ రేఖ' పూర్తయినా, అల్లర్లు పెరుగుతాయనే భయంతో బ్రిటీష్ ప్రభుత్వం దాని వివరాలను ఆగస్టు 17 వరకు రహస్యంగా ఉంచింది. దాంతో తాము ఏ దేశంలో ఉన్నామో తెలియని తీవ్ర గందరగోళంలో రాత్రికి రాత్రే దాదాపు 1.5 కోట్లకు పైగా ప్రజలు శరణార్థులుగా మారారు. చరిత్రలోనే అతిపెద్ద వలసల వల్ల చెలరేగిన మత ఘర్షణల్లో లక్షలాది మంది ప్రాణాలు కోల్పోగా, నగరాలన్నీ




రక్తసిక్తమయ్యాయి. దేశమంతా వేడుకల ఉత్సాహంలో ఉంటే గాంధీజీ ఢిల్లీలోని సంబరాలకు దూరంగా ఉన్నారు. బెంగాల్‌లోని కలకత్తా, నౌఖాలి ప్రాంతాల్లో చెలరేగిన తీవ్ర మత ఘర్షణలను ఆపడానికి, శాంతి స్థాపన కోసం కలకత్తాలోని 'హైదరీ మంజిల్' వద్ద ఆ రోజంతా ఉపవాస దీక్ష, ప్రార్థనలు నిర్వహించారు. సంబరాలు చేసుకోవడం కంటే తోటి మానవుల ప్రాణాలను రక్షించడమే ముఖ్యమని ఆయన భావించారు.

**రాత్రి 11.00 గంటలకు సమావేశం:**

అదే సమయంలో ఢిల్లీలోని రాజ్యాంగ పరిషత్ భవనంలో రాత్రి 11 గంటలకు చారిత్రాత్మక ప్రత్యేక సమావేశం ప్రారంభమైంది. సుచేతా కృపలానీ ఆలపించిన 'వందేమాతరం' గీతంతో సభ ప్రారంభమవగా, రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రారంభ ప్రసంగం చేశారు. అర్ధరాత్రి కాబోయే కొద్ది నిమిషాల ముందు నెహ్రూ తన ప్రసిద్ధ "ట్రిస్ట్ విత్ డెస్టినీ" ప్రసంగాన్ని అందించారు. ప్రపంచం నిద్రిస్తున్న వేళ, భారత్ స్వేచ్ఛాయుత జీవనంలోకి మేల్కొంటోందని ఆయన చెప్పారు. మరొక ప్రధాన సాంప్రదాయ ఘట్టంగా, తమిళనాడులోని తిరువాడుతురై అధీనం మఠానికి చెందిన వేద పండితులు బంగారు 'సెంగోల్' అంటే రాజదండం ను నెహ్రూకు అందజేశారు. తమిళ సంప్రదాయం ప్రకారం అధికార మార్పిడికి, ధర్మబద్ధమైన పాలనకు గుర్తుగా ఈ రాజదండాన్ని నెహ్రూ స్వీకరించారు. సరిగ్గా అర్ధరాత్రి 12:00 గంటలు కాగానే రాజ్యాంగ భవనం "ఇంకిలాబ్ జిందాబాద్", "భారత్ మాతాకీ జై" నినాదాలతో హోరెత్తింది. హంసా మెహతా భారత రాజ్యాంగ సభకు అధికారికంగా త్రివర్ణ పతాకాన్ని సమర్పించగా, సభ్యులందరూ దేశ సేవకు అంకితమవుతామని ప్రతిజ్ఞ చేయడంతో స్వతంత్ర భారతావని ఆవిర్భవించింది.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ

**విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

**ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.**

**హైదరాబాద్ పల్స్ న్యూస్,నారాయణఖేడ్, ఆగస్టు 13:** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత లాంగ్ నోట్ పుస్తకాలను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు అవసరమైన పాఠ్య, నోట్ పుస్తకాలను ఉచితంగా అందజేస్తోందన్నారు. ఒక్కో విద్యార్థికి 12 నాణ్యమైన లాంగ్ నోట్ పుస్తకాలను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు.

**రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు అభినందనీయం:**

నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 900 మంది విద్యార్థులు చదువుతుండటం అభినందనీయమన్నారు. కళాశాల రాష్ట్రస్థాయిలో రెండో



ర్యాంకు సాధించడం నారాయణఖేడ్ నియోజకవర్గానికే గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ఘనత సాధించడంలో కృషి చేసిన కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమై ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా ప్రతి మండల కేంద్రంలో గ్రంథాలయాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంథాలయానికి విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను తన సొంత నిధులతో రూ.50 వేల విలువ మేరకు త్వరలో అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**అక్టోబర్ 2న గోల్డ్ మెడల్ ప్రదానం:**

గతంలో కళాశాలను సందర్శించిన సందర్భంగా అత్యధిక మార్కులతో మొదటి ర్యాంకు సాధించే విద్యార్థికి తన తండ్రి స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి పేరుతో నిర్వహిస్తున్న పీకేర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్ అందజేస్తామని ప్రకటించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తుచేశారు. తన తండ్రి జన్మదినం సందర్భంగా అక్టోబర్ 2న ఆ గోల్డ్ మెడల్‌ను ప్రదానం చేస్తామని తెలిపారు.

**విద్యతోనే నిజమైన గౌరవం:**

సమాజంలో మంచి విలువలు, గౌరవం సాధించడానికి డబ్బు, పదవితో పాటు విద్య ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే అన్నారు. డబ్బు, పదవి ప్రతి ఒక్కరికీ లభించకపోవచ్చని, అయితే విద్యను ప్రతి ఒక్కరూ కష్టపడి సాధించగలిగే సంపద అని పేర్కొన్నారు. విద్య ద్వారా జ్ఞానం, ఆత్మవిశ్వాసం, మంచి వ్యక్తిత్వం పెంపొందడంతో పాటు సమాజంలో మంచి పేరు, గౌరవం లభిస్తాయని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తమ తల్లిదండ్రులకు, గురువులకు, నారాయణఖేడ్ నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆటో యూనియన్ ఆర్థిక సాయం

**హైదరాబాద్ పల్స్ న్యూస్,చర్ల, ఆగస్టు 13:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తేగడ గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు తెల్లమల్ల అజయ్ కుమార్ గుండెపోటుతో మృతి చెందారు. గత కొన్నేళ్లుగా ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్న అజయ్ కుమార్ మృతితో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న తోటి ఆటో కార్మికులు, యూనియన్ సభ్యులు అజయ్ కుమార్ కుటుంబానికి అండగా నిలిచారు. దశదిశ కార్యక్రమంలో భాగంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.25 వేల ఆర్థిక సాయాన్ని ఆటో యూనియన్ అధ్యక్షుడు పామర్ బాలాజీ అందజేశారు. ఈ సందర్భంగా పామర్ బాలాజీ మాట్లాడుతూ.. అజయ్ కుమార్ కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని, వారి కుటుంబానికి ఆటో యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కష్టపడి ఆటో నడుపుతూ కుటుంబాలను పోషిస్తున్న ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మూడు చక్రాలు రోడ్డుపై తిరిగితేనే కుటుంబాలను పోషించుకునే పరిస్థితి ఆటో కార్మికులదని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.12 వేల ఆర్థిక సహాయాన్ని ఆటో



కార్మికులకు అందజేసి, వారి కుటుంబాలకు అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు, ఆటో యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల పక్షాన నిలుస్తా.. దాసరి ఆదినారాయణ

**జర్నలిజం, న్యాయవ్యవస్థపై నమ్మకం**

**ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని వెల్లడి**

**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 13, ఖమ్మం జిల్లా ప్రతినిధి:** ప్రజల సమస్యలపై స్పందిస్తూ, బాధితులకు అండగా నిలవడమే తన ప్రధాన లక్ష్యమని జాతీయ మానవ హక్కుల కమిటీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దాసరి ఆదినారాయణ అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో ముందస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి ఆదినారాయణ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న పరిణామాలను ప్రజల ముందుకు తీసుకురావడంలో జర్నలిజం, ప్రజలకు న్యాయం అందించడంలో న్యాయ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ రెండు వ్యవస్థలపై తనకు ఎంతో నమ్మకం ఉందని, సమాజంలో న్యాయం, బాధ్యత, ప్రజాస్వామ్య విలువలు బలపడేందుకు ఇవి ఎంతో అవసరమని పేర్కొన్నారు. తనప్రజా జీవితంలో ఎలాంటి పరిస్థితుల్లోనైనా ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆదినారాయణ స్పష్టం చేశారు. సమస్యలతో తనను ఆశ్రయించే వారికి తన శక్తి మేరకు సహాయ సహకారాలు అందిస్తూ, మానవ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తనకు నిజమైన బాధ్యత అని అన్నారు. ముందస్తు జన్మదిన వేడుకల సందర్భంగా



పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మంద ప్రకాష్, సతీష్, మహేష్, వెంకన్న, జానీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఐడెంటింటి కార్డులు పంపిణి

**పంపిణి చేసిన సుదగాని పౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గం, మూటకొండూర్ మండలం, చాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు ఐడెంటింటి కార్డులు పంపిణి చేసిన సుదగాని పౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ ఈ సందర్భంగా హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి, శ్రద్ధతో చదువుకోని మంచి ఫలితాలు తీసుకారావాలి అని అన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, మంచి ర్యాంకులు సాధించేందుకు ప్రోత్సహిస్తుంది అని అన్నారు. వారసత్వ సంపదతో కాకుండ సమాజంలో గౌరవం, హోద కేవలం చదువుకోవడం ద్వార వస్తుందిని ఆయన అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోర బాలగంగాధర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ముదిరాజ్, ఉపసర్పంచ్ పెల్లిమెల్లి భూమయ్య గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు క్రిష్ణవేణి, పాఠశాల చైర్మన్ సి.హెచ్ మమత, రిటైర్డ్ టీచర్ జక్క యాదిరెడ్డి, నాయకులు పబ్బతి భూపాల్ రెడ్డి, అనంతుల వెంకట్ రెడ్డి, వారాల మురళిమోహన్ రెడ్డి, అనంతుల రాజీ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి.

**ప్రతి నెల 7వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్.**

**మున్సిపల్ కమిషనర్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం.**



**జహీరాబాద్ ఆగస్టు 13, హైదరాబాద్ పల్స్ న్యూస్:** జహీరాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మే నెల వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ డిమాండ్ చేశారు. ప్రతి నెల 7వ తేదీలోపు మున్సిపల్ కార్మికులకు వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ.. మే నెల వేతనాలు ఇప్పటికీ అందకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జనరల్ బడ్జెట్ లేదనే కారణంతో ఎస్‌టీఓల ద్వారా వేతనాల చెల్లింపునకు చెక్కులు పంపుతున్నప్పటికీ, ఇప్పటివరకు కార్మికులకు వేతనాలు అందలేదన్నారు. పారిశుధ్య కార్మికుల వేతనాలను ప్రభుత్వం ట్రెజరీలో నిలిపివేయడం సరికాదని అన్నారు. పెద్ద కాంట్రాక్టర్లకు వెంటనే నిధులు విడుదల చేస్తున్న ప్రభుత్వం.. పారిశుధ్య కార్మికుల వేతనాల విషయంలో మాత్రం నిర్లక్ష్యం చేయడం తగదని పేర్కొన్నారు. తక్షణమే పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్మికుల వినతిపై మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ, వేతనాల చెల్లింపులో ఉన్న సాంకేతిక సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సాంకేతిక సమస్యల వల్ల చెల్లింపులు సాధ్యం కాకపోతే మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి నిధులు కేటాయించి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ యూనియన్ నాయకులు యశోదమ్మ, మోహన్, సందీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక
"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్
- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413
www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad

## పటాన్‌చెరు సర్కిల్‌లో జోనల్ కమిషనర్

# నారాయణ అమిత్ విస్తృత క్షేత్రస్థాయి పరిశీలన

**నీటి నిల్వ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి.**

**ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి.**

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 13, శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి జోన్, పటాన్‌చెరు సర్కిల్ పరిధిలోని టెల్లాపూర్ వార్డులో జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ గురువారం విస్తృతంగా క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. స్థానిక పౌర సమస్యలు, రహదారులు, డ్రైనేజీ, మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించిన ఆయన పెండింగ్ పనులను వేగవంతం చేసి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో టెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

**నల్లగండ్ల రోడ్డులో డ్రైనేజీ పనులకు ఆదేశం:**
నల్లగండ్ల రోడ్డులో ఎస్‌బీఐ బ్యాంక్ సమీపంలో రోడ్డుపై నీరు నిలుస్తున్న ప్రాంతాన్ని జోనల్ కమిషనర్ పరిశీలించారు. నీటి నిల్వ సమస్యకు పరిష్కారంగా డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ ప్రాంతంలో కొత్త రోడ్డు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.

**రోడ్లకు వెంటనే మరమ్మతులు:**
ఆర్ఎంసీ ప్లాంట్ సమీపంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సురక్షిత ప్రయాణాన్ని దృష్టిలో ఉంచుకుని దెబ్బతిన్న రోడ్లకు వెంటనే ప్యాచ్‌వర్క్ చేపట్టాలని అధికారులకు సూచించారు.

**ఊర్జిత్ విల్లాస్ వద్ద నీటి నిల్వ సమస్యపై దృష్టి:**
ఊర్జిత్ విల్లాస్ పరిసరాల్లోని నీటి నిల్వ ప్రాంతాన్ని కమిషనర్ పరిశీలించారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు ఇటీవల చేపట్టిన చర్యలను సమీక్షించారు. నీరు నిలిచిపోకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.

**రాజపుష్ప రోడ్డులో ప్రమాదాల నివారణకు చర్యలు:**
రాజపుష్ప రోడ్డులో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాన్ని జోనల్ కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడి మౌలిక వసతుల పరిస్థితిని సమీక్షించి, ప్రమాదాల నివారణకు అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సౌకర్యం, మెరుగైన రోడ్డు కనెక్టివిటీకి ప్రాధాన్యతనిస్తూ మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ సూచించారు. పౌర సమస్యలను సకాలంలో పరిష్కరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు.



# జాతీయ జెండా స్ఫూర్తి దేశాన్ని నడిపిస్తుంది

## హర్ ఘర్ తిరంగా స్ఫూర్తితో దేశవ్యాప్తంగా తిరంగా ర్యాలీలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, నారాయణఖేడ్, ఆగస్టు** 13: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం స్ఫూర్తితో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడే సంగప్ప అన్నారు. దేశవ్యాప్తంగా యువత, విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు తిరంగా ర్యాలీలు నిర్వహిస్తూ దేశభక్తిని చాటుతున్నారని తెలిపారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేటలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో సంగప్ప విద్యార్థులు, యువకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులకు మాత్రమే జాతీయ జెండాను ఎగురవేసే అవకాశం ఉండేదని, ప్రతి పౌరుడికి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవించే హక్కును కల్పించిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వానిదేనని అన్నారు. మోదీ పిలుపు మేరకు నిజాంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ వరకు నిర్వహించిన తిరంగా ర్యాలీలో వందలాది మంది యువకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారని సంగప్ప తెలిపారు. జాతీయ జెండా స్ఫూర్తి ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించి దేశాన్ని మరింత బలంగా ముందుకు నడిపిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు రాజుగౌడ్, పార్టీ



నాయకులు పట్నం మాణిక్, కాశీనాథ్, చిలుక అంజి, నాగధర్ సాయి, సగణాకర్, మల్లేశం, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరు జర్నలిస్టుల ఐక్యతకు రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు

**త్వరలో పటాన్‌చెరులో రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహిద్దాం - కే. విరహత్ అలీ.**

**పటాన్‌చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 13:** టీయూడబ్ల్యూజే–ఐజేయూ పటాన్‌చెరు నియోజకవర్గ నూతన కార్యవర్గం రాష్ట్ర అధ్యక్షుడు కే. విరహత్ అలీని గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని యూనియన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్ కుమార్ అధ్యక్షతన, పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడు పత్తి నరసింహ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కే. విరహత్ అలీ మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన జర్నలిస్టుల సమావేశం కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతమై రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ప్రశంసించారు. జర్నలిస్టుల్లో సంఘం పట్ల విశ్వాసాన్ని పెంపొందించేలా నూతన కార్యవర్గం



పనిచేసిందని అభినందించారు. టీయూడబ్ల్యూజే–ఐజేయూ సంఘానికి 75 ఏళ్ల ఘన చరిత్ర ఉందని పేర్కొన్న ఆయన, క్రమశిక్షణకు మారుపేరైన సంఘంలో ప్రతి జర్నలిస్టు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పదవి అనేది అధికారం కాదని, అది ఒక బాధ్యత మాత్రమేనని అన్నారు. అహంకారానికి దూరంగా ఉండి సేవాభావంతో పనిచేసినప్పుడే పదవికి గౌరవం లభిస్తుందని తెలిపారు.

**పటాన్‌చెరులో రాష్ట్రస్థాయి సమావేశం:**
త్వరలో పటాన్‌చెరులో రాష్ట్రస్థాయి సమావేశాన్ని భారీ స్థాయిలో నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని విరహత్ అలీ తెలిపారు. ఇందుకు స్థానిక నూతన కార్యవర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పటాన్‌చెరుకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆ ప్రాంతం ప్రత్యేక ప్రాధాన్యత కలిగి ఉందని పేర్కొన్నారు. సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నూతన కార్యవర్గం నిరంతరం కృషి చేయాలని సూచించారు. యూనియన్ కోసం నిస్వార్థంగా పనిచేసే ప్రతి కార్యకర్తను నాయకత్వం గుర్తించి, వారి సేవలను ఎల్లప్పుడూ గౌరవిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు అబ్దుల్ బాసిత్, జిల్లా ఉపాధ్యక్షుడు పర్చ శ్రీనాథ్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ భూపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షులు శివకుమార్, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు శేఖర్, పురుషోత్తం, శ్రీనివాస్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్ ని పారద్రోలుదాం

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డా.జి సుబ్బారావు

**రామగుండం, ఆగస్టు 13, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** హెచ్ఐవి–ఎయిడ్స్ ని పారదోలుదాం అని కళాశాల జంతుశాస్త్ర విభాగం, హెల్త్ కేర్ విభాగం మరియు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఐసీటీసీ విభాగాల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా. సుబ్బారావు పిలుపునిచ్చారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఐసీటీసీ విభాగ కౌన్సిలర్ శంకర్ ముఖ్య వక్త గా వ్యవహరించి ఎయిడ్స్ కేసులు ఒకప్పుడు అధికంగా ఉండేవని కానీ ఇప్పుడు ఈ అవగాహన కార్యక్రమాల వలన, ప్రభుత్వ చొరవ వలన చాలా తగ్గాయి అని 2030 వరకు ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం అని పిలుపునిచ్చారు. తదనంతరం జంతుశాస్త్ర విభాగం, హెల్త్ కేర్ విభాగాల అధిపతి డా.డి. కిరణ్మయి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి కారణాలను, లక్షణాలను, నివారణ చికిత్సలను గురించి తెలుసుకోవాలని, విద్యార్థులు నిరక్షరాస్యులకు కూడా అవగాహన కలిగించాలని కోరారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా.జి.సుబ్బారావు మాట్లాడుతూ ఎయిడ్స్ అంటించుకునే వ్యాధి అని, దీని మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హెల్త్ కేర్ అధ్యాపకులు బి.ప్రసాద్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ పి. సవిత, అధ్యాపకులు డా.జి.శారద, పి.శ్రీదేవి, సుమలత, నివేదిత, స్రవంతి, సమత మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




# క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్యప్రకాష్**




**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 13, నర్సింహులపేట :** బాగా చదివి గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్య ప్రకాష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పీఎం శ్రీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్నావజ్జుల ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.70వేల విలువ చేసే క్రీడా దుస్తులను 130 మంది విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కృషి చేస్తానని, విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు రమా దేవి, భాజపా ధార్మిక రాష్ట్ర కో కన్వీనర్ నిరంజన్ దేశాయ్, యువజన నాయకుడు బండి రమేష్, కొండబత్తిని రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం వీరేందర్, గ్రామ ఉప సర్పంచ్ కాస యాకయ్య, భాజపా మండల అధ్యక్షుడు సూరబోయిన సతీష్, ఏరనాగి కుమార్, నెలకుర్తి సత్యనారాయణ రెడ్డి, ఎర్ర వెంకట్ రాం నర్సయ్య, మాజీ దేవాలయ చైర్మన్లు రమేష్ బాబు, మంచినీళ్ల లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కొంపల్లి సతీష్ సాగర్ ఆధ్వర్యంలో సార్వజనిక తిరంగ ర్యాలీ

**జాతీయ జెండాలతో, దేశభక్తి నినాదాలతో విద్యార్థుల ర్యాలీ**

**ముఖ్య అతిథులుగా గిరివర్ధన్ రెడ్డి, డా. ఎస్. మల్లారెడ్డి**



**ఆగస్టు 13, కొంపల్లి, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** కొంపల్లి బీజేపీ అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్ ఆధ్వర్యంలో ఎన్.సి.ఎల్ కాలనీ నుండి వెన్ సాయి ప్రాజెక్టు వరకు నిర్వహించిన సార్వజనిక తిరంగ ర్యాలీ దేశభక్తి నినాదాలతో మారుమోగింది. ఈ కార్యక్రమానికి మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులు డి.గిరివర్ధన్ రెడ్డి, కన్వీనర్ డా.ఎస్. మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సతీష్ సాగర్ మాట్లాడుతూ గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి పిలుపుతో భారతమాత ముద్దుబిడ్డలుగా, జాతి సమీక్యతను చాటుతూ ఈ తిరంగ ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ, అనాటి స్వతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ యువతలో దేశభక్తిని చాటేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి చైతన్య కాలేజీ విద్యార్థులు, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎడమ జనార్ధన్ రెడ్డి, తిరంగ యాత్ర కోఆర్డినేటర్ మహేందర్ సాగర్, స్థానిక నాయకులు శంకర్ నాయక్, మధు, ఆకుల శ్రీనివాస్, ప్రకాష్ రావు, మురళి కృష్ణ, సంతోష్ వర్మ, చెన్నరెడ్డి, తిరుపతి, శివ, ప్రకాష్, లక్ష్మణ్, రాజేష్ మరియు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ములకలపల్లిలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**సర్పంచ్ డీఎస్ కళావతి జగదీష్.**



**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 13, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** మండలంలోని ములకలపల్లి గ్రామంలో దోమల నియంత్రణకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. సర్పంచ్ డీఎస్ కళావతి జగదీష్ నేతృత్వంలో గ్రామంలోని పలు ప్రాంతాల్లో దోమల నివారణ మందును పిచికారీ చేశారు. వర్షాకాలం నేపథ్యంలో దోమల వ్యాప్తి పెరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు నివసించే ప్రాంతాలతో పాటు దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్న ప్రదేశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. గ్రామంలో పరిశుభ్రతను కాపాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు కొనసాగిస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామస్థులు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పారిశుద్ధ్యంపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

## అల్వాల్ లో "హర్ ఘర్ తిరంగా ర్యాలీ"

**పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాణిక్ రెడ్డి.**




**ఆగస్టు 13, ఆల్వాల్, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని పిలుపునిస్తూ నిర్వహిస్తున్న ఉద్యమమే 'హర్ ఘర్ తిరంగా'ఈ అభియాన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా ఘనంగా తిరంగా యాత్రలు, ర్యాలీలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా అల్వాల్ మీ సేవా కూడలి నుంచి ఐజి చౌరస్తా వరకు ఆల్వాల్ పరిధిలోని మూడు డివిజన్స్ ఆధ్వర్యంలో హర్ గర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. తిరంగా ర్యాలీలో ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాణిక్ రెడ్డి పాల్గొన్నారు. అల్వాల్ డివిజన్,మచ్చ బొలారం డివిజన్, వెంకటాపురం డివిజన్ తో పాటు అల్వాల్ సర్కిల్ పరిధిలోని బీజేపీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి జాతీయ పతాకాలను ఎగురవేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాణిక్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రజల్లో జాతీయ భవాని పెంపొందించే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ జాతీయ పతాకాన్ని ఇళ్లపై ఎగరవేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్రం సిద్ధించి 80 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజల్లో దేశభక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో హర్ ఘర్ తిరంగా నినాదంతో దేశవ్యాప్తంగా పట్టణాలు పల్లెలు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి ప్రజలను దేశ భక్తిలో ఏకం చేయడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఎంతోమంది మహనీయుల గొప్ప త్యాగాలతో స్వాతంత్రం సిద్ధించిందని, ఆగస్టు 15 సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మణ్,శ్రీనివాస్ వర్మ, మాధవ్, ఆర్ కే.శ్రీనివాస్, సీనియర్ నాయకులు వి.కే మహేష్, వెంకటేష్, కృష్ణ రెడ్డి,స్టేట్ ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ సుజాత, ఐటి కన్వీనర్ కరుణ శ్రీ,స్టేట్ ఎ సి మోర్చా సోషల్ మీడియా పద్మని కో కన్వీనర్ మల్లికార్జున్ గౌడ్, మోర్చా డివిజన్ ప్రెసిడెంట్ ఉదయ్ ప్రకాష్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ రాజి రెడ్డి,మచ్చ బొలారం డివిజన్ అధ్యక్షులు అజయ్ రెడ్డి, ఆల్వాల్ డివిజన్ అధ్యక్షుడు కార్తీక్ గౌడ్, వెంకటాపురం డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, దండ్గే సూర్య, బీజేపీ నాయకులు, మహిళ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కంటోన్మెంట్లోని పలు వార్డుల్లో "హర్ ఘర్ తిరంగా" యాత్ర బైక్ ర్యాలీ

**పాల్గొన్న ఎంపీ ఈటల, నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా**

**ఆగస్టు 13, బోయిన్పల్లి, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని పిలుపునిస్తూ నిర్వహిస్తున్న ఉద్యమమే 'హర్ ఘర్ తిరంగా యాత్ర.ఈ అభియాన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా ఘనంగా తిరంగా యాత్రలు,ర్యాలీలు కొనసాగుతున్నాయి. హర్ ఘర్ తిరంగా యాత్రలో దేశభక్తి చాటడం ప్రతి పౌరుడిలో జాతీయతా భావాలను,దేశభక్తిని పెంపొందించడం ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం. జాతీయ గీతం 'వందేమాతరం' 150 ఏళ్ల ఉత్సవాల నేపథ్యంలో కంటోన్మెంట్ పరిదిలోని పలు వార్డుల్లో నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మాద మల్లికార్జున్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరై జాతీయ జెండాను చేతబుని కంటోన్మెంట్లోని పలు వార్డుల్లో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా నరేంద్ర మోడీ పిలుపు మేరకు అందరు తమ తమ ఇంటి పై జాతీయ జెండాను ఎగుర వేసి జాతీయ భావాన్ని పెంపోదించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్ భానుక నర్మదా మల్లికార్జున్,వైస్ ప్రెసిడెంట్ బి న్ శ్రీనివాస్, కన్వీనర్ విజయానంద్,సీనియర్ నాయకులు టోపీ శంకర్, సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, వార్డ్ -1 ప్రెసిడెంట్ రాకేష్, వార్డ్ -6 ప్రెసిడెంట్ ప్రతిక్, వార్డ్ -7 ప్రెసిడెంట్, పవన్ కుమార్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## కశ్విక కోసం కదిలిన యువత.. మానవత్వానికి ప్రతీకగా విరాళాల సేకరణ

**నాతో కలిసి అడుగు వేసిన ప్రతి ఒక్కరూ ధన్యావాదాలు మంద ప్రకాష్**

**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 13, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
ప్రాణాలతో పోరాడుతున్న చిన్నారి కశ్వికకు అండగా నిలిచేందుకు యువత పెద్ద సంఖ్యలో ముందుకొచ్చి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. చిన్నారి వైద్య ఖర్చుల కోసం చేపట్టిన విరాళాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన షేక్ జానీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని కిరాణా దుకాణాలు, వివిధ వ్యాపార సంస్థలను సందర్శిస్తూ దాతలను సంప్రదించారు. చిన్నారి కశ్విక అనారోగ్య పరిస్థితి, కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వివరించడంతో పలువురు వ్యాపారులు, దాతలు మానవతా హృదయంతో తమ వంతు సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విరాళాల సేకరణలో భాగస్వాములయ్యారు. ఎవరి స్థాయికి తగ్గట్టుగా వారు సహాయం చేస్తూ చిన్నారి ప్రాణాలను కాపాడాలనే సామాజిక బాధ్యతలో తమ వంతు పాత్ర పోషించారు. ఈ సందర్భంగా సుమారు రూ.20 వేలకుపైగా విరాళాలు సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. చిన్నారి కశ్విక అరుదైన జన్యు సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న విషయం తెలిసి పలువురు స్పందిస్తున్నారు. వైద్య చికిత్సకు భారీ మొత్తంలో ఖర్చు అవసరమవుతుండటంతో నిరుపేద కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో సమాజం నుంచి లభిస్తున్న ప్రతి రూపాయి కుటుంబానికి ఎంతో విలువైనదిగా మారుతోంది. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు, వ్యాపారులు, యువతతో పాటు చిన్నారి కోసం తమ వంతు సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ యువ జర్నలిస్టు మంద ప్రకాష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కశ్విక చికిత్స పూర్తయ్యే వరకు మరింత మంది దాతలు ముందుకొచ్చి సహాయం అందించాలని ఆయన కోరారు. పసిపాప కోసం యువత ఒక్కటై అడుగులు వేయడం మానవత్వానికి నిదర్శనమని, కశ్విక కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరి సహకారం మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. చిన్నారి ఆరోగ్యంగా ఇంటికి తిరిగి వచ్చే వరకు ఈ సహాయ సహకారాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్, వెంకన్న, సతీష్, సక్రం, తదితరులు పాల్గొన్నారు



## చిన్నారి కశ్వికకు ఆధ్యా హాస్పిటల్ అధినేత డాక్టర్ రాంప్రసాద్ చేయూత

**రూ.5 వేల ఆర్థిక సాయం అందజేత..**
**త్వరలో స్వయంగా పరామర్శిస్తానని హామీ.**

**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 13, ఖమ్మం జిల్లా ప్రతినిధి:**
తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన ఐదేళ్ల చిన్నారి కశ్విక తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఖమ్మం నగరంలోని ఆధ్యా హాస్పిటల్ అధినేత డాక్టర్ రాంప్రసాద్ మానవతా దృక్పథంతో స్పందించారు. చిన్నారి వైద్య చికిత్సకు తన వంతు సహకారంగా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆపన్నహస్తం అందించారు. చిన్నారి కశ్వికకు మెరుగైన వైద్యం అందించేందుకు కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో దాతల సహకారం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ పరిస్థితిని తెలుసుకున్న డాక్టర్ రాంప్రసాద్ వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన వైద్య ఖర్చుల కోసం దాతలు, సేవా సంస్థలు, ప్రజలు తమకు తోచిన విధంగా ముందుకు రావాలని ఆయన కోరారు.

**సహాయం కంటే మించిన భరోసా:**
కశ్విక కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడంతో పాటు, చిన్నారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా తెలుసుకోవాలనే ఉద్దేశంతో త్వరలోనే ఆస్పత్రికి వెళ్లి పరామర్శిస్తానని డాక్టర్ రాంప్రసాద్ తెలిపారు. వైద్య రంగానికి చెందిన వ్యక్తిగా చిన్నారి పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, అవసరమైన సహాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. తీవ్ర అనారోగ్యంతో చిన్నారి ప్రాణాలతో పోరాడుతున్న సమయంలో సమాజంలోని ప్రతి ఒక్కరి సహకారం ఎంతో కీలకమని పలువురు పేర్కొన్నారు. ఇప్పటికే పలువురు దాతలు తమకు తోచిన మేరకు సహాయం అందిస్తుండగా, మరింత మంది ముందుకొస్తే కశ్విక



చికిత్సకు అవసరమైన ఆర్థిక భారాన్ని కుటుంబం కొంతవరకు అధిగమించే అవకాశం ఉంటుంది. చిన్నారి కశ్విక త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తల్లిదండ్రుల చెంతకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ డాక్టర్ రాంప్రసాద్ అందించిన సహాయం మానవత్వానికి నిదర్శనంగా నిలిచిందని పలువురు అభినందించారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ద్వారా సమాజంలో మానవతా విలువలను మరింత బలపరచాల్సిన అవసరం ఉందని వారు అన్నారు.

## కౌసల్యాదేవిపల్లి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల పరిశీలన

**విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యం.**
**సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి.**

**హైదరాబాద్ పల్స్ న్యూస్,నర్సింహులపేట, ఆగస్టు 13:**
కౌసల్యాదేవిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా గ్రామ సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి గురువారం ఆకస్మికంగా పాఠశాలను సందర్శించి మౌలిక వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులు, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజన వంటశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల ఆవరణలో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పాఠశాలలో ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, గ్రామపంచాయతీ తరఫున పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.సర్పంచ్ స్వయంగా



పాఠశాలను సందర్శించి పరిశుభ్రత, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అజయ్, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని విరమించుకోవాలి

**డిమాండ్లను పరిష్కరించకపోతే అసెంబ్లీ ముట్టడిస్తాం.**
**యూఎస్పీసీ నాయకులు.**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, నర్సింహులపేట, ఆగస్టు 13:** ప్రభుత్వ పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని యూఎస్పీసీ నాయకులు డిమాండ్ చేశారు. యూఎస్పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపులో భాగంగా నాలుగంచెల ఉద్యమ కార్యాచరణలో భాగంగా నర్సింహులపేట మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్‌కు మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా మండల నాయకులు వై. క్రాంతికుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 27 వేల పాఠశాలలను 4 వేల పాఠశాలలకు కుదించడం సరైన నిర్ణయం కాదన్నారు. ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, 40 మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు.జీఓ 190ను అమలు చేసి 317 జీవో కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు పంపించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. మరో మండల నాయకుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులకు ఆగస్టు 15లోపు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు బేసిక్ పే అమలు చేయాలని డిమాండ్ చేశారు.నాయకులు నామా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వం చెల్లించాల్సిన ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీ నివేదికను తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని



డిమాండ్ చేశారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో ధర్నాలు నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకపోతే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, శేఖర్, బాలాజీ, నరసింహారావు, మోహన్, శ్రీనివాస్, వెంకన్న, యాకయ్య, సమ్మరాజు, జంపయ్య, సాత్విక్, నరసింహులు, రాజు, లింగరాజు, కృష్ణ, కేజీబీవీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కశ్విక కన్నీటి కష్టం.. విదేశం నుంచి జయచంద్ర చేయూత

**చిన్నారి అనారోగ్య పరిస్థితి తెలుసుకుని రూ.2 వేల సాయం**

**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 13, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
అనారోగ్యంతో చికిత్స పొందుతున్న చిన్నారి కశ్వికకు వైద్య ఖర్చుల కోసం మరో మానవతా హస్తం అందింది. డోర్నకల్ పట్టణం యాదవ్‌నగర్‌కు చెందిన కేశబోయిన జయచంద్ర యాదవ్ చిన్నారి చికిత్సకు రూ.2 వేల ఆర్థిక సహాయం అందించారు. ప్రస్తుతం విదేశాల్లో ఉన్నప్పటికీ చిన్నారి అనారోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న వెంటనే స్పందించి తన వంతు బాధ్యతగా ఈ సాయం అందించడం అభినందనీయంగా మారింది. డీఎస్ శ్రీనివాస్ యాదవ్, కేశబోయిన వెంకటేష్‌లు వీడియో కాల్ ద్వారా కశ్విక అనారోగ్య పరిస్థితి, కొనసాగుతున్న వైద్యం, కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను జయచంద్ర యాదవ్‌కు వివరించారు. చిన్నారి పరిస్థితి గురించి తెలుసుకున్న ఆయన ఆలస్యం చేయకుండా సహాయం అందించారు. దూరంగా ఉన్నప్పటికీ ఆపదలో ఉన్న చిన్నారి పట్ల స్పందించిన తీరు ఆయన మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. కశ్విక వైద్యానికి భారీగా ఖర్చు అవుతున్న నేపథ్యంలో దాతలు అందిస్తున్న ప్రతి రూపాయి కుటుంబానికి ఎంతో విలువైనదిగా మారుతోంది. చిన్నారి ఆరోగ్యం కోసం సమాజంలోని దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని పలువురు కోరుతున్నారు. కేశబోయిన జయచంద్ర యాదవ్ డోర్నకల్ పట్టణ సీనియర్ రాజకీయ నాయకుడు కేశబోయిన కోటిలింగం కుమారుడు. ప్రజా జీవితంలో తన తండ్రి కొనసాగించిన సేవా భావాన్ని, కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలిచే తత్వాన్ని జయచంద్ర యాదవ్ కూడా కొనసాగిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. చిన్నారి కశ్వికకు సాయం అందించడం ద్వారా తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ మానవత్వానికి ప్రాధాన్యత ఇస్తున్నారని అభినందించారు. అపదలో ఉన్న చిన్నారికి అండగా నిలిచేందుకు దూరం అడ్డంకి కాదని నిరూపిస్తూ, విదేశం నుంచే జయచంద్ర యాదవ్ అందించిన చేయూత కశ్విక కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చింది.






# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు సంగారెడ్డి జిల్లాలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**సుమారు 1,500 మంది పోలీసులతో బందోబస్తు.**

**ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు.**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 13, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆగస్టు 15న సంగారెడ్డి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సుమారు 1,500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. భద్రతా ఏర్పాట్లపై జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అలసత్వానికి తావివ్వకూడదని ఆదేశించారు. అనంతరం అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్‌తో కలిసి ఎలిప్యాడ్, కాన్వాయ్ మార్గం, పార్కింగ్ ప్రాంతాలు, గంజీ మైదాన్, ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, హాస్టల్ గడ్డ, తారా కళాశాల, సీఎస్ఐ చర్చి, ఐబీ చౌరస్తా తదితర




ప్రాంతాలను పరిశీలించారు. సభా స్థలమైన అంబేద్కర్ స్టేడియంలో భద్రతా ఏర్పాట్లను కూడా సమీక్షించారు. సభా ప్రాంగణంలో ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలు, వీఐపీ భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, ప్రజల రాకపోకలు, అత్యవసర సేవల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ముందస్తు ప్రణాళికతో విధులు నిర్వహించి భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావివ్వకూడదని అధికారులను ఆదేశించారు.

బస్సులు, వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలు: ముఖ్యమంత్రి సభకు వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చే బస్సులు, వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలను కేటాయించారు.

- **ఆందోల్ నియోజకవర్గం: గంజీ మైదాన్**
- **నారాయణఖేడ్, జిన్నారం, హత్నూర: ప్రభుత్వ మెడికల్ కళాశాల**
- **జహీరాబాద్, సంగారెడ్డి నియోజకవర్గాలు: హాస్టల్ గడ్డ ఈద్గా**



- **పటాన్‌చెరు, ఇందిరేశం, ఈసనాపూర్: న్యూ బస్ స్టాండ్**
- **నాలుగు చక్రాల వాహనాలు: మహబూబ్ సాగర్ చెరువు కట్ట, ప్రభుత్వ బాలికల పాఠశాల**
- **ద్విచక్ర వాహనాలు: ప్రభుత్వ బాలుర పాఠశాల**
- **మీడియా వాహనాలు: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల**

సభకు వచ్చే బస్సులు, నాలుగు చక్రాల, ద్విచక్ర వాహనాలను తమకు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కోరారు

# దివ్యాంగులకు వీల్‌చైర్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

**ఆగస్టు 15న 100 మంది దివ్యాంగులకు ఉచితంగా వీల్‌చైర్లు పంపిణీ**

**హైదరాబాద్ పల్స్ న్యూస్,నర్సింహులపేట, ఆగస్టు 13:** దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపే లక్ష్యంతో ఆగస్టు 15న మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో 100 మంది దివ్యాంగులకు ఉచితంగా వీల్‌చైర్లు, ఇతర ఉపకరణాలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్ గంగారబోయిన రఘు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి యూట్యూబర్ హర్ష సాయి ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దివ్యాంగులకు




అవసరమైన సహాయాన్ని అందించడం ద్వారా వారి జీవితాల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, స్వావలంబనకు తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలిపారు. అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమానికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం 7306360003 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేసిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోషా శ్రీనివాస్ చేతుల మీదుగా యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న యూనిఫాంలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో చదివి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థుల చదువులకు, పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎలాప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింగ్ రావు, స్కూల్ హెడ్ మాస్టర్ సార్ ఉపాధ్యాయుల బృందం, మరియు ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, బొమ్మారపు రామకృష్ణ, లక్ష్మీ బాలరాజు, ఓరుగంటి మానస నాగరాజు, ఎస్.కె గాలిబి యాకూబ్, బిట్కూర్ మహేష్ స్కూల్ చైర్మన్ ఓరుగంటి రమ్య, వైస్ చైర్మన్ బొమ్మరపు అనురాధ, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# భారత నేవీ సరికొత్త డ్రోన్ ప్లాన్.. ఏకంగా వెయ్యి కిలోమీటర్ల దూరం వెళ్లి చంపేస్తాయ్

**యుద్ధనౌకల నుంచే సుదూర లక్ష్యాలపై దాడి.**

**స్వదేశీ సాంకేతికతకు ప్రాధాన్యం.**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, న్యూఢిల్లీ, ఆగస్టు 13:**
సముద్రంలో భారత నావికాదళ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అధునాతన డ్రోన్ వ్యవస్థలను సమకూర్చుకునే దిశగా చర్యలు కొనసాగుతున్నట్లు సమాచారం. ఆధునిక యుద్ధాల్లో డ్రోన్ల ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో, యుద్ధనౌకల నుంచే సుదూర ప్రాంతాల్లోని లక్ష్యాలను చేరుకోగల సామర్థ్యం ఉన్న డ్రోన్ వ్యవస్థలను సమకూర్చుకునేందుకు నేవీ సిద్ధమవుతున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి.

**1,000 కిలోమీటర్ల పరిధి:**
ప్రతిపాదిత డ్రోన్లు సుమారు 1,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను చేరుకునే సామర్థ్యం కలిగి ఉండేలా రూపొందించనున్నట్లు సమాచారం. దీంతో శత్రు తీరప్రాంత రక్షణ వ్యవస్థలకు యుద్ధనౌకలు నేరుగా చేరువ కాకుండానే సుదూర ప్రాంతాలపై వ్యూహాత్మక దాడులు నిర్వహించే సామర్థ్యం పెరగనుంది. ఈ డ్రోన్లు సుమారు 9 గంటల పాటు గాల్లో ఉండగలిగేలా, గంటకు 200 నాట్ల వరకు వేగంతో ప్రయాణించేలా రూపొందించనున్నట్లు తెలుస్తోంది. పగలు, రాత్రి సమయాల్లో లక్ష్యాలను గుర్తించేందుకు ఎలక్ట్రో-ఆప్టికల్, ఇన్‌ఫ్రారెడ్ సెన్సార్లను వినియోగించనున్నట్లు సమాచారం.

**ఒక ఆపరేటర్.. 10 డ్రోన్లు:**
ఈ వ్యవస్థలో ఒక డిజిటల్ ఆపరేటర్ ఒకేసారి 10 డ్రోన్లను నియంత్రించే అవకాశం ఉంటుందని నివేదికలు పేర్కొంటున్నాయి. అవసరాన్ని బట్టి డ్రోన్ల నియంత్రణను మరో నౌకకు లేదా తీర ప్రాంతంలోని ల్యాండ్ స్టేషన్‌కు బదిలీ చేసే సౌకర్యం కూడా ఉండనుంది. ప్రతికూల సముద్ర వాతావరణంలోనూ పనిచేసే సామర్థ్యాన్ని కల్పించేందుకు వ్యవస్థను రూపొందించనున్నారు. బలమైన గాలులు, అధిక తేమ వంటి కఠిన పరిస్థితుల్లోనూ పనిచేసేలా వీటిని అభివృద్ధి చేయనున్నట్లు సమాచారం.

**'మేక్ ఇన్ ఇండియా'కు ప్రాధాన్యం:**
ఈ డ్రోన్ వ్యవస్థల విషయంలో స్వదేశీ సాంకేతికతకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. 'బై ఇండియన్-- ఐ డి డి ఎం' కేటగిరీ కింద భారతీయ సంస్థల నుంచి వీటిని సమకూర్చుకునే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. సుదూర ప్రాంతాల్లో నిఘా, వ్యూహాత్మక దాడుల సామర్థ్యాన్ని పెంచే స్వయంచాలక డ్రోన్ వ్యవస్థలు భవిష్యత్ యుద్ధాల్లో కీలక పాత్ర పోషించనున్న నేపథ్యంలో, భారత నావికాదళం తన సాంకేతిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది.

# గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ.25 వేల విరాళం

**పెరుమండ్ల సంకీసలో యాదవ సంఘానికి మాలోత్ నెహ్రూ నాయక్ ఆర్థిక చేయూత**



**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 13, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
డోర్నకల్ మండలం పెరుమండ్ల సంకీస గ్రామంలో యాదవుల ఆరాధ్యదైవమైన గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర నాయకులు మాలోత్ నెహ్రూ నాయక్ రూ.25 వేల విరాళాన్ని అందజేశారు. గురువారం జరిగిన కార్యక్రమంలో డోర్నకల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతల ఉపేందర్ గౌడ్ చేతుల మీదుగా ఈ విరాళాన్ని సంకీస యాదవ సంఘం అధ్యక్షుడు సోమనబోయిన అప్పయ్యకు అందించారు. గ్రామ సర్పంచ్ జీడి మధు గండు బాబు సమక్షంలో విరాళం అందజేయడం జరిగింది. ఆలయ నిర్మాణానికి సహకారం అందించిన మాలోత్ నెహ్రూ నాయక్‌కు సంకీస యాదవ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తమ ఆరాధ్యదైవం గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి అందించిన ఈ ఆర్థిక సహాయం అభినందనీయమని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావడం ద్వారా గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని యాదవ సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మాలోత్ నెహ్రూ నాయక్‌కు సంఘం సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## రేణికుంటలో కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో మార్నింగ్ వాక్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం రేణికుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మరియు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశానుసారం ప్రతి ఒక్క అర్హుడైన లబ్ధిదారునికి పెన్షన్ మరియు ప్రభుత్వ పథకాలు అందించాలని ఉద్దేశంతో రేణికుంట గ్రామంలో ఇంటికి ఇంటికి వెళ్లి లబ్ధిదారులను గుర్తించాలని మార్నింగ్ వాక్ కార్యక్రమం గురువారం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వారికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా మరియు వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేణికుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొద్దుల నగేష్ కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ కోరే మల్లయ్య, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ పోసుగొండ మధు, నాగపురి భాస్కర్, వార్డు మెంబర్ గొర్రె మల్లయ్య, రాంగళ్ళ కృష్ణ,రాంగళ్ళ బాలరాజు, బొద్దుల ఆదినారాయణ, సట్టు బిక్షపతి, కోరే కృష్ణ, రంగ లక్ష్మణ్, మాచర్ల మల్లేష్, దయ్యాల వెంకటేష్, దయ్యాల మల్లేష్, బొద్దుల సత్యనారాయణ, నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## హర్ ఘర్ తిరంగా యాత్ర విజయవంతం

### బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా గురువారం రోజు యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో పాల్గొని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశ ఐక్యత, సమగ్రత, జాతీయ స్ఫూర్తిని చాటుతూ ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరాలని, ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావన మరింత బలపడాలని హర్ ఘర్ తిరంగా యాత్ర సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు గుంటిపల్లి మహేశ్వరి సత్యనారాయణ , వంగపల్లి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. అలాగే వివేకానంద ఫార్మసీ కాలేజీ యాజమాన్యం మరియు విద్యార్థిని విద్యార్థులు, విజ్ఞాన్ స్కూల్ యాజమాన్యం మరియు విద్యార్థిని విద్యార్థులు,



వంగపల్లి గ్రామంతో పాటు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాను చేతబూని దేశభక్తి నినాదాలతో ర్యాలీని విజయవంతం చేశారని అన్నారు.

## విద్యుత్ సంక్షోభంతో బంగ్లాదేశ్ విలవిల.. భారత్ వైపు చూపు

**షాపులు, మాల్స్ రాత్రి 8 గంటలకే మూసివేత.**

**అదనపు డీజిల్ కోసం భారత్‌ను కోరిన బంగ్లాదేశ్.**



**హైదరాబాద్ పల్స్ న్యూస్,ఢాకా, ఆగస్టు 13:** బంగ్లాదేశ్ తీవ్ర విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దేశంలోని పలు ప్రాంతాల్లో గంటల తరబడి విద్యుత్ కోతలు విధిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ డిమాండ్‌కు సరిపడా సరఫరా లేకపోవడంతో విద్యుత్‌ను ఆదా చేసేందుకు ప్రభుత్వం పలు కీలక ఆంక్షలు విధించింది.విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు దేశవ్యాప్తంగా షాపింగ్ మాల్స్, మార్కెట్లు, దుకాణాలను రాత్రి 8 గంటలలోపే మూసివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. వాణిజ్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా రాత్రి 8 గంటలలోపే ముగించాలని సూచించింది. అలంకరణ దీపాల వినియోగాన్ని నిషేధించడంతో పాటు విద్యుత్ బిల్‌బోర్డులను రాత్రి 7 గంటలలోపే ఆపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆసుపత్రులు, ఫార్మసీలకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఇచ్చింది.

**రోజుకు 8--10 గంటల విద్యుత్ కోతలు:**
రాజధాని ఢాకా పరిసర ప్రాంతాల్లోని గ్రామాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉన్నట్లు సమాచారం. కొన్ని ప్రాంతాల్లో రోజుకు 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ కోతలు ఉంటున్నాయి. దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ సుమారు 18 వేల మెగావాట్లకు చేరుకోగా, సరఫరా 13 వేల మెగావాట్లకు కూడా చేరడం లేదని నివేదికలు పేర్కొంటున్నాయి. విద్యుత్ కోతలతో పాటు అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ కేంద్రాలపై ప్రజలు ఆగ్రహంతో దాడులకు దిగిన ఘటనలు కూడా చోటుచేసుకున్నట్లు సమాచారం.

**ఇంధనం, గ్యాస్ కొరతే ప్రధాన కారణం:**
బంగ్లాదేశ్‌లో నెలకొన్న విద్యుత్ సంక్షోభానికి ఇంధనం, గ్యాస్ కొరత ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. బంగ్లాదేశ్ తన చమురు అవసరాల్లో 90 శాతానికి పైగా, గ్యాస్ అవసరాల్లో సుమారు 30 శాతం దిగుమతులపైనే ఆధారపడుతోంది. అమెరికాకు చెందిన ఎక్సెలరేట్ ఎనర్జీ టెర్మినల్‌లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంతో ఎల్ఎన్‌జీ సరఫరా గణనీయంగా తగ్గింది. జూలై 21 తర్వాత టెర్మినల్ మూసివేయడంతో సరఫరాపై ప్రభావం పడింది. ఈ వారం ప్రారంభంలో టెర్మినల్ పాక్షికంగా తిరిగి కార్యకలాపాలు ప్రారంభించినప్పటికీ, సముద్రంలో ప్రతికూల వాతావరణం కారణంగా కొన్ని ఎల్ఎన్‌జీ నౌకలు సరుకును దించలేకపోయాయి. దీంతో దిగుమతి చేసుకునే విద్యుత్ సరఫరా కూడా తగ్గిపోయి సంక్షోభం మరింత తీవ్రమైంది.

**భారత్‌ను ఆశ్రయించిన బంగ్లాదేశ్:**
తీవ్ర ఇంధన కొరత నేపథ్యంలో అదనపు డీజిల్ సరఫరా చేయాలని బంగ్లాదేశ్ భారత్‌ను కోరినట్లు సమాచారం. భారత్-బంగ్లాదేశ్ మధ్య ఉన్న పైప్‌లైన్ ద్వారా డీజిల్ సరఫరా చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. తీవ్ర విద్యుత్, ఇంధన సంక్షోభం నుంచి బయటపడేందుకు బంగ్లాదేశ్ ఇప్పుడు పొరుగుదేశమైన భారత్ సహాయంపై దృష్టి సారించింది.

## స్వాతంత్ర్య దినోత్సవం.... ఈసారి జరుపుకునేది 79వదా? 80వదా?

**ఆగస్టు 15 వేడుకలకు దేశవ్యాప్తంగా ఏర్పాట్లు**

**'వికసిత భారత్ 2047'లో యువశక్తికి ప్రాధాన్యం**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, న్యూఢిల్లీ, ఆగస్టు 13:** దేశవ్యాప్తంగా ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బ్రిటిష్ పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిన చారిత్రక రోజును గుర్తుచేసుకుంటూ దేశ ప్రజలు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.

**79వదా.. 80వదా?**
2026 నుంచి 1947ను తీసివేస్తే 79 వస్తుంది కాబట్టి ఈ ఏడాది 79వ స్వాతంత్ర్య దినోత్సవమా అనే సందేహం కొందరిలో ఉంది. అయితే 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం లభించిన రోజునే మొదటి స్వాతంత్ర్య దినోత్సవంగా పరిగణిస్తారు. ఆ ఏడాది నుంచి లెక్కిస్తే 2026 ఆగస్టు 15న జరుపుకునేది 80వ స్వాతంత్ర్య దినోత్సవం అవుతుంది.

**'వికసిత భారత్ 2047'లో యువశక్తికి ప్రాధాన్యం:**
ఈ ఏడాది స్వాతంత్ర్య వేడుకలకు 'వికసిత భారత్ 2047 సాధనలో యువశక్తి పాత్ర' అనే ప్రధాన థీమ్‌ను ఎంచుకున్నట్లు సమాచారం. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరాన్ని ఈ థీమ్ ప్రతిబింబిస్తుంది.అలాగే జాతీయ గేయం 'వందేమాతరం' రూపుదిద్దుకుని 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ ఏడాది స్వాతంత్ర్య వేడుకల్లో వందేమాతరానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

**ఎర్రకోటపై ఘనంగా వేడుకలు:**
ఆగస్టు 15న ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ప్రధానమంత్రి త్రివిధ దళాలు, ఢిల్లీ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.జాతీయ పతాకావిష్కరణ అనంతరం 21 గన్ సెల్యూట్, జాతీయ గీతాలాపనతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వైమానిక దళ హెలికాప్టర్ల ద్వారా పూలవర్షం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.దేశవ్యాప్తంగా పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంస్థలు, గ్రామాలు, పట్టణాల్లో జాతీయ పతాకావిష్కరణలు, సాంస్కృతిక కార్యక్రమాలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఐడీపీఎల్ చౌరస్తా "తిరంగా ర్యాలీ" లో పాల్గొన్న ఎంపీ ఈటల

### కుత్బుల్లాపూర్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహణ

**ఆగస్టు 13, ఐడీపీఎల్, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఐడీపీఎల్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "తిరంగా ర్యాలీ"లో మల్కాజిగిరి ఎంపీఈటల రాజేందర్ పాల్గొన్నారు. జాతీయ జెండాను చేతబూని ర్యాలీలో పాల్గొన్న ఈటల రాజేందర్ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ విభిన్న జాతులు, సంస్కృతులు, భాషలు ఉన్నప్పటికీ కలిసి జీవించే దేశం భారతదేశమని అన్నారు. మనందరం భారతమాత ముద్దుబిడ్డలమని పేర్కొన్నారు. జనగణమన, వందేమాతరం వంటి జాతీయ భావనలు అసేతు హిమాచలం భారతీయులను ఐక్యంగా ఉంచుతున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచ పటంపై భారతదేశ ఔన్నత్యం సమున్నతంగా నిలుస్తోందన్నారు. దేశ అభివృద్ధి కోసం మోదీకి ప్రతి ఒక్కరూ చేయూతనిచ్చి, ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు మరియు ఇంచార్జి మల్లారెడ్డి, వడేపల్లి రాజేశ్వర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి, జిల్లా జనరల్ సెక్రెటరీ విగ్నేష్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు శేఖర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ శేషగిరి రావు, కూకట్‌పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ కాంత రావు, కన్వీనర్ శ్రీకర్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్ల జయశేఖర్ గౌడ్, ఎంబీసీ



కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, సీనియర్ నాయకులు వేముల రమేష్, బీజేవైఎం నాయకులు శ్రీనాథ్, సాయి కిరణ్ రెడ్డి, ఆర్తిక్ యాదవ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో మహిళలకు మరో కొత్త పథకం ప్రారంభించనున్న కాంగ్రెస్

**బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**మహిళల ఆర్థిక అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం**

**మొదటి ప్రాధాన్యతలో మేరు కులస్తులు : ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 13, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాల మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా 100 శాతం సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి బీర్ల ఐలయ్య ప్రత్యేక ధన్యవాదాలు.ఈ పథకానికి ఆగస్టు 15వ తేదీ నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు బీసీ మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ పథకంలో ముఖ్యంగా మేర కులస్తులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 మంది చొప్పున మొత్తం 1,19,000 మంది మహిళలకు ఈ కుట్టు మిషన్లను అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. 100 శాతం సబ్సిడీతో ఒక్కో ఆటోమేటిక్ కుట్టు మిషన్‌కు రూ.12,000 చొప్పున ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పెట్రోల్ పంపులు, ఇందిరా క్యాంటీన్లు, ఆర్టీసీ బస్సులు తదితర కార్యక్రమాల ద్వారా ఇప్పటికే ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని, అదే విధంగా బీసీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు కుట్టు మిషన్ల పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని బీర్ల ఐలయ్య అన్నారు. భవిష్యత్‌లో ఈ పథకాన్ని మరింత విస్తరించి మహిళలకు అదనపు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**మార్నింగ్ వాక్ ద్వారా ప్రజల వద్దకు సంక్షేమ పథకాలు**
యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మార్నింగ్ వాక్ కార్యక్రమాల ద్వారా నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి కుటుంబాలను సందర్శిస్తున్నారని బీర్ల ఐలయ్య తెలిపారు. ప్రజల సమస్యలు, అవసరాలను తెలుసుకుని వారికి అర్హత ఉన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను గుర్తించి, దరఖాస్తులు నమోదు చేసి సంబంధిత అధికారులకు అందజేస్తున్నామని పేర్కొన్నారు

**స్వయం సహాయక సంఘాల మహిళలకు 30 రకాల ఉచిత రక్త పరీక్షలు.**
తెలంగాణ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా 30 రకాల రక్త పరీక్షలను ఉచితంగా నిర్వహించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని బీర్ల ఐలయ్య తెలిపారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే మొదటగా ఆలేరు నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందని ఆయన వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచిత రక్త పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు.

**ఎస్ఐఆర్ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రథమ స్థానం.**



తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన బిఎల్ఓలు, వారికి సహకరించిన బిఎల్ఎలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుడు రాజు జన్మదిన వేడుకలు.

**శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు, మిత్రబృందం**

**యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్ష**







జహీరాబాద్ ఆగస్టు 13, హైదరాబాద్ పల్స్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నాల్యాల్ మండల్ న్యమతాబాద్ కాంగ్రెస్ యువ నాయకుడు రాజు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, అభిమానులు తరలివచ్చారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిధులుగా నాయిని జైపాల్ పోలీస్,డాక్టర్ అశోక్, జర్నలిస్టు సవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ న్యాల్కల్ మండల నాకులు బండమీది నర్సిములు రాజును శాలువాతో సత్కరించి పుష్పమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. రాజు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, వారి ఆశీస్సులు ఎల్లువేళలా తనకు మార్గదర్శకమని చెప్పారు. పోలీస్ జైపాల్ మాట్లాడుతూ .. యువతలో రాజు చూపిస్తున్న చురుకుదనం, సామాజిక సేవాభావంఅభినందనీయమన్నారు. డాక్టర్ అశోక్, జర్నలిస్టు నవీస్ కుమార్ మాట్లాడుతూ అయన ఆరోగ్యంతో, ఆత్మవిశ్వాసంతో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాల్యాల్ మండల్ కాంగ్రెస్ నాయకులు బండమీది నర్సింలు, రంజిత్, సాంసస్, సంజీవ్ కుమార్, సంజీవ్, రాజు, శ్రీనివాస్, వినోద్ కుమార్, శ్రీనివాస్, గ్రామ యువత కార్యకర్తలు తదితరులు పాల్లోని రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యువతకు ప్రేరణగా నిలుస్తూ, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ .. తనపై చూపిన అభిమానానికీ తనని అదరిస్తూ వచ్చిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు మరింత చేరువవుతూ, యువత అభివృద్ధికీ, సమాజ సేవా కార్యక్రమాలకు తన వంతు కృషీ చేస్తానని సంకల్పం వ్యక్తం చేశారు. చివరిగా ప్రత్యేక ప్రార్ధనలు, శుభాకాంక్షలతో కార్యక్రమం ముగిసింది. రాజు నాయకత్వం వర్ధిల్లాలని , ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో ముందుకు సాగాలని అందరూ ఆకాంక్షించారు.

# డిజిటల్ మీడియాతో మార్పు సాధ్యమేనా?

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 13, తెలంగాణ బ్యూరో :** గతంలో వార్తలు, చైతన్యం, సిద్ధాంతాలు కేవలం కొద్దిమంది ఆధిపత్య వర్గాల నియంత్రణలో ఉన్న పత్రికలు, టీవీ ఛానెల్స్ ద్వారా మాత్రమే ప్రజలకు చేరేవి. పాలకులకు వ్యతిరేకంగా ఏమైనా ఉంటే వాటిని అణచివేసేవారు. స్మార్ట్‌ఫోన్ మరియు ఇంటర్నెట్ కారణంగా ప్రతి ఒక్కరూ వార్తలను సృష్టించగలరు, నిజాలను బయటపెట్టగలరు. ఆధిపత్య వర్గాలు దాచిపెట్టాలనుకున్న విషయాలు క్షణాల్లో కోట్లాది మందికి చేరుతున్నాయి. కౌంటర్-ఆధిపత్యం?గ్రామ్సీ చెప్పిన సాంస్కృతిక ఆధిపత్యాన్ని ఎదుర్కోవడానికి 'ప్రతి-ఆధిపత్యం' చాలా ముఖ్యం.? పాలకుల అబద్ధాలను, వివక్షను ఎత్తిచూపుతూ సోషల్ మీడియా వేదికగా బలమైన సైద్ధాంతిక చర్చలు జరుగుతున్నాయి.?అణగారిన వర్గాల చరిత్ర, మహాపురుషుల సిద్ధాంతాలు, హక్కుల గురించి అవగాహన అట్టడుగు స్థాయికి చేరుతోంది. దీనివల్ల ప్రజలలో ఆలోచనా విధానం మారుతోంది.? భయం, మోసం ద్వారా ప్రజలను విడదీసి పాలిస్తున్న శక్తులకు డిజిటల్ మీడియా రూపంలో గట్టి ఎదురుదెబ్బ తగులుతోంది.? కుల వివక్షకు గురైన వారు, హక్కులను కోల్పోతున్న వారు డిజిటల్ వేదికల ద్వారా ఒక్కటవుతున్నారు.? ఒక ప్రాంతంలో జరిగే అన్యాయాన్ని దేశవ్యాప్తంగా లేదా ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మార్చడానికి, ప్రభుత్వాలను నిలదీయడానికి సోషల్ మీడియా ఒక అస్త్రంగా మారింది. ?కేవలం డిజిటల్ మీడియా ఉన్నంత మాత్రాన సంపద లేదా అధికారం వాటంతట అవే చేతిలోకి రావు. కానీ, డిజిటల్ మీడియా ద్వారా వచ్చే 'చైతన్యం' ప్రజలను రాజకీయంగా మరియు సామాజికంగా సంఘటితం చేస్తుంది. ఎప్పుడైతే అణగారిన వర్గాలు, బీసీలు చైతన్యవంతులై, తమ ఓటు హక్కును, రాజ్యాంగ హక్కులను ఒక ఆయుధంగా మలచుకుంటారో, అప్పుడు వ్యవస్థలు కూడా తలవంచక తప్పదు. చైతన్యమే ఏ విప్లవానికైనా మొదటి అడుగు.



**ఓబిసి ఇంటలేక్చవల్ ఫోరం కన్వీనర్: డాక్టర్ పర్వతం వెంకటేశ్వర్**

**91775 66741**

# తెలంగాణలో బీసీల రాజకీయ సార్వభౌమత్వం సాధనే టీఆర్పీ లక్ష్యం

**రెడ్ల విగ్రహాలను పెకలిస్తాం..**

**రాబోయేది బీసీల రాజ్యమే..**

**పార్టీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 13, తెలంగాణ బ్యూరో:** హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలో జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలు రాజకీయంగా బానిసలుగా కాకుండా, పాలకులుగా ఎదగాల్సిన సమయం వచ్చిందని తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు. 'సర్జికల్ స్ట్రైక్ 59'లో భాగంగా నాలుగు కీలక నియోజకవర్గాల గణాంకాలను విడుదల చేస్తూ, బీసీ సమాజం ఏ విధంగా మోసపోతుందో ఆయన వివరించారు.

కామారెడ్డి నియోజకవర్గం:

కామారెడ్డి నియోజకవర్గంలో మొత్తం 2,20,789 ఓటర్లు ఉండగా, అందులో బీసీల ఓట్లు 1,40,630 ఉన్నాయని, రెడ్డి సామాజిక వర్గం ఓట్లు కేవలం 9,828 మాత్రమే అని లెక్కలు బయటపెట్టారు. ఇంత తక్కువ ఓట్లు ఉన్నా రెడ్డి నాయకులే ఇక్కడ పెత్తనం చేస్తున్నారని, గెలిచిన కాటిపల్లి వెంకటరమణ రెడ్డి బీసీల నోట్లో మట్టి కొడుతూ ఈడబ్ల్యూఎస్ (జుఔా) రిజర్వేషన్ల కోసం హైకోర్టులో పిటిషన్ వేశారని మల్లన్న మండిపడ్డారు.

**నిజామాబాద్ రూరల్:**

నిజాంబాద్ రూరల్ నియోజకవర్గంలో 64% ఓట్లు (1,63,837) బీసీలవే అయినప్పటికీ, కేవలం 9,620 ఓట్లు ఉన్న రెడ్డి సామాజిక వర్గం నుంచి భూపతి రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారని ఆయన పేర్కొన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే రెడ్లు చూస్తున్నారని రాబోయే ఎన్నికల్లో బీసీలే ఎమ్మెల్యే అభ్యర్థులుగా నిలబడతారని ఆయన స్పష్టం చేశారు

**బాల్కొండ నియోజకవర్గం:**

2,21,511 ఓట్లలో బీసీల ఓట్లు 1,43,212 కాగా, రెడ్డి ఓట్లు కేవలం 8,408 మాత్రమే అని,అయినప్పటికీ ఇక్కడ బీసీలకు కాకుండా రెడ్డి నాయకత్వానికే ప్రాధాన్యత దక్కుతోందని అన్నారు. ఏ పార్టీ కూడా రెడ్డిలకు మాత్రమే టికెట్ ఇస్తూ బీసీలను నయవంచనకు గురి చేస్తుందని ఆయన మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరఫున బీసీ అభ్యర్థిని బరిలోకి నిలబెట్టి బంపర్ మెజారిటీతో గెలిచి బాల్కొండ నియోజకవర్గం నుండి బీసీల్లో చేతుల్లోకి తీసుకొస్తామని ఆయన భీమా వ్యక్తం చేశారు

**హుజూరాబాద్:**

1,59,068 బీసీ ఓట్లు ఉన్న ఈ నియోజకవర్గంలో 18,968 ఓట్లు ఉన్న రెడ్డి సామాజిక వర్గం నుంచి పాడి కౌశిక్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గం లో అత్యధిక జనాభా శాతం ఉన్న ముదిరాజులు రాబోయే ఎన్నికల్లో తమ సత్తా చాటబోతున్నట్టు ఆయన తెలిపారు. ముదిరాజులు తలుచుకుంటే హుజురాబాద్ లో రెడ్లకు రాజకీయ సమాధి కట్టడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో రెడ్లకు కనీసం పోటీ చేసే అవకాశం కూడా బీసీలు ఇవ్వరని, ఆ పరిస్థితి కల్పించే బాధ్యత తెలంగాణ రాజ్యాధికార పార్టీలని ఆయన స్పష్టం చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో అప్పటి కెసిఆర్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 33% నుండి 23%కి తగ్గించి, 10% రిజర్వేషన్లకు కోత పెట్టారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో 'ముదిరాజ్ తల్లి పాలు తాగి పెరిగాను' అని చెప్పి బీసీల ఓట్లు దండుకున్నారని విమర్శించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రెండు కోట్ల మంది బీసీలను వంచించారని దుయ్యబట్టారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి స్వప్రయోజనాల కోసం, పెండింగ్ బిల్లుల కోసం సిద్ధాంతాలు లేకుండా పార్టీలు మారుతున్నారని (టిడిపి, బిఆర్ఎస్, కాంగ్రెస్), బీసీలు మాత్రం పార్టీల వెంట బానిసల్లా తిరుగుతున్నారని, బీసీలు కూడా ఆ పార్టీలను వదిలిపెట్టి అసలైన బీసీ రాజ్యం కోసం పోరాడుతున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ వైపు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కామారెడ్డిలో ముదిరాజ్, మున్నూరు కాపు, కురుమ, పద్మశాలి, గౌడ వంటి అనేక కులాల నుంచి సమర్థవంతమైన నాయకులు ఉన్నారని, వారందరికీ బి-ఫామ్‌లు ఇవ్వకుండా కేవలం అనుచరులుగానే వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలను బానిసలుగా కాకుండా ఎమ్మెల్యేలుగా తయారు చేసే ఏకైక పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ మాత్రమేనని, అందుకే జనగామ టికెట్‌ను ముదిరాజ్ బిడ్డకు లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ బిక్షపతి ముదిరాజ్ కు కేటాయించామని చెప్పారు. సెప్టెంబర్ 17న తెలంగాణ రాజ్యాధికార పార్టీ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర ప్రారంభించనున్నట్లు మల్లన్న ప్రకటించారు. 2028 నాటికి తెలంగాణలోని ప్రతి నియోజకవర్గంలో బీసీ జెండా పాతాలని, బీసీ ప్రభుత్వం ఏర్పడాలని పిలుపునిచ్చారు. రాబోయే బీసీ ప్రభుత్వంలో సర్దార్ సర్వాయి పాపన్న, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, పండుగల సాయన్న, ఎర్ర సత్యమన్న వంటి మహనీయుల విగ్రహాలకు సముచిత గౌరవం కల్పిస్తామని, ఆధిపత్య వర్గాలైన రెడ్ల గుర్తులను తొలగిస్తామని స్పష్టం చేశారు. బీసీ యువత, మేధావులు ఈ వివక్షను గమనించి, ఆధిపత్య వర్గాల నీడ నుంచి బయటకు వచ్చి తమ సొంత రాజకీయ శక్తిని చాటాలని ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు



# టీజీ రెసిడెన్షియల్ స్కూల్ కాలేజీలో కమిషనర్ తనిఖీ.

**జహీరాబాద్, ఆగస్టు 13, హైదరాబాద్**





**పల్స్ న్యూస్ :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి. ప్రభాకర్ హోతి-కేలోని టీజీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీని తనిఖీ చేశారు. పాఠశాల, కళాశాల ప్రాంగణంలోని పారిశుధ్య నిర్వహణ, పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. పాఠశాల, కళాశాల ఆవరణతో పాటు పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులు, సిబ్బందికి పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్.



**చౌటకూర్ ఆగస్టు 13, హైదరాబాద్ పల్స్ న్యూస్ :** చౌటకూర్ మండలంలోని బద్రిగూడెం గ్రామానికి చెందిన నిండు గర్భిణి అనిత మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించి, మనోధైర్యం కల్పించారు. అదేవిధంగా ఉప్పరిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ తండ్రి మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. మరో రెండు కుటుంబాల్లో పెద్దలు మృతి చెందిన విషయం తెలుసుకుని ఆయా కుటుంబాలను కూడా కలిసి సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అందోల్ దీ=ా సీనియర్ నాయకులు పెట్లోళ్ల జైపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు చౌకంపల్లి శివకుమార్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కాశపాగ ఇమ్మయ్య, దీ=ా సీనియర్ నాయకులు దర్శన్‌రెడ్డి, దేవయ్య, గ్రామ సర్పంచ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 13 :** ముత్తంగి డివిజన్, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని సరిహద్దు కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న మోరిగనీటి సమస్యకు శాశ్వత పరిష్కారందిశగా చర్యలు చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం ఇస్నాపూర్ మున్సిపల్, ముత్తంగి డివిజన్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలిసి కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముత్తంగి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల నుండి వచ్చే మురుగు నీటిని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని యుజిడిల ద్వారా తరలించాల్సి వస్తోందని తెలిపారు. యుజిడిల పైపు సామర్థ్యం తక్కువ ఉండడం మూలంగా నిరంతరం సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని ఆయా శాఖల అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. రెండు శాఖల అధికారులు సమన్వయంతో జనాభాకు అనుగుణంగా నూతన అంతర్గత మురుగు నీటి కాలువల పైపులైన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి అతి త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ రావు, డిఈలు కృష్ణవేణి, నరసింహ రావు, మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, కౌన్సిలర్లు ఆంజనేయులు, వెంకటేష్, మేరాజ్ ఖాన్, నిజాముద్దీన్ బాబా, అబిద్, కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.